VISALAANDHRA, VIJAYAWADA Phone No 376

రండి వినండి!! రక్షణ పొందండి!!!

క్రీస్తు సువార్త మహాసభలు

1959 మార్చి 20 నుండి 25 వరకు విజయవాడలో

(ప్రభుత్వ పశువుల ఆస్పత్రికి ఎదురుగా వేయబడిన పందిరిలో)

స్వదేశీయులు విదేశీయులు ఉపన్యసించెదరు.

ప్రతిరోజు [illegible] 4-30 గం|| నుండి కార్యక్రమముండును.

— బి. రాజరత్నం

వసతి ఏర్పాట్లు కలవు. పూటకు 0-4-0 చొప్పున భోజనం ఏర్పాటు చేయబడును.

# విశాలాంధ్ర

700409

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌన్‌టెన్ కలాలకు చాలా మంచివి.

తయారు చేయువారు:

Research Chemical Laboratories,

Madras-4, Bangalore-3, New Delhi-1.

RECHLAB'S Iris INK

7 సంపుటి ] విజయవాడ * మార్చి 16 1959 * సోమవారం [ సంచిక 353

# ‘నాగపూర్ తీర్మానంపై కాంగ్రెసులో చీలిక వచ్చినాసరే లక్ష్యపెట్టను’

## కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ జనాంతిక సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రసంగం

## సహకార సూత్రాలపై చేస్తున్న దాడిని ఒక్కుమ్మడిగా ఎదుర్కోవాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 14

భూసంస్కరణలపై నాగపూర్ కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం విషయంలో కాంగ్రెసు సంస్థలో చీలిక వచ్చినాసరే తాను లక్ష్యపెట్టనని ప్రధాన మంత్రి నెహ్రూ జనాంతికంగా జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో అన్నట్లు రూఢిగా తెలుస్తున్నది. ఈ సమావేశంలో నాగపూర్ తీర్మానాలను గట్టిగా సమర్థిస్తూ శ్రీ నెహ్రూ ప్రసంగించారు.

నాగపూర్ తీర్మానం, దేశాన్ని చైనా సమిష్టి వ్యవసాయ పద్ధతివైపుకు తీసుకొనిపోతున్నదనే విమర్శ “ప్రజలను భయపెట్టడానికి” చేస్తున్న విమర్శ అని శ్రీ నెహ్రూ అన్నారు.

సహకార సూత్రాలు పరిశ్రమలలో కూడ ప్రవేశపెట్టాలని ఇటీవల తాను బొంబాయిలో అన్న తరువాత కొందరు వ్యక్తులు, పత్రికలు నాగపూరు తీర్మానంపై కలిసి దాడి చేస్తున్నట్లు నెహ్రూ తెలియజేశారు.

“ఈ దాడిని మనం ఒకపార్టీగా నిలబడి ఎదుర్కోవాలి” అని శ్రీ నెహ్రూ అన్నట్లు తెలుస్తున్నది.

“నాగపూరు తీర్మానంలోని సూత్రాలను మనలో ఎవరైనా అంగీకరించలేకపోతే, ఇక ఈ సమస్యపై చర్చలు [illegible] కోసం [illegible]” అని కూడా శ్రీ నెహ్రూ అన్నట్లు తెలుస్తున్నది. [illegible]

[illegible] వారికి శాశ్వతంగా ఆలోచించుకోడానికి సమయం. నాగపూర్ తీర్మానాల విషయమై పూర్తిగా చర్చించుకున్న తరువాత మనం ఒక పార్టీగా ఒకనిర్ణయానికి రావడం ఎంతో అవసరం. అటువంటి తుది చర్చల్లో నాగపూర్ తీర్మాన సూత్రాలతో ఏకీభవించలేనివారుంటే, అప్పుడే మనం వారితో విభేదించడానికి అంగీకరించాలి. దానితో వారికీ మనకీ చెల్లు. ప్రతి ఒక్కడిని పోయిన చోటుగూడా ఓదారుస్తుండడం కష్టం కదా” అని శ్రీ నెహ్రూ అన్నారు.

నాగపూర్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై ఆ తీర్మానాన్ని తాను బలవంతంగా రుద్దుతున్నట్లు “కొన్ని వర్గాలు” వారు చేసిన ఆరోపణ శుద్ధ అబద్ధం అన్నారు.

“నాగపూర్ తీర్మానం అనివార్యంగా వచ్చినటువంటిది. దాన్ని నేను అంగీకరిస్తున్నాను. సేవా సహకార సంఘాలు, సహకార వ్యవసాయమూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పడాల్సిందే” అని శ్రీ నెహ్రూ నొక్కిచెప్పారు.

### ప్రణాళికలు

“ప్రథమ, ద్వితీయ ప్రణాళికలు రెండూ సహకార సంఘాల ప్రాముఖ్యతను గూర్చి నొక్కిచెప్పాయి. అయితే నాగపూర్ తీర్మానం అదే విషయమై అంతకన్నా ఇంకాస్త మోతాదులో నొక్కి చెప్పింది. మిగిలి ఉన్న మూడు సంవత్సరాల్లోనూ సేవా సహకార సంఘాల్ని గూర్చి ఏమాత్రం అనుభవం చిక్కినా చాలు. ప్రజలే సంఘాల్ని స్వతస్సిద్ధంగానే ఆహ్వానిస్తారు. తద్వారా మనం సహకార వ్యవసాయానికి పురోగమించ వీలవుతుంది” అని నెహ్రూ అన్నారు.

నాగపూర్ కాంగ్రెసు విషయమై కొన్ని వర్గాలు, కొన్ని పత్రికలు చేసిన విమర్శలను గూర్చి వ్యాఖ్యానిస్తూ, ఈ విషయంలో “అస్పష్ట అభిప్రాయాలన్నింటి”ని తొలగించటానికి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులంతా కృషి చేయాలన్నారు. ఫలితంగా మనమంతా ఐక్యపార్టీగా ముందుకు పోగలమని. దేశాన్ని ముందుకు గొనిపోగలమని శ్రీ నెహ్రూ చెప్పారు.

### కమతాల పరిమితి

భూపరిమితి విషయమై మాట్లాడుతూ శ్రీ నెహ్రూ యింకా ఇలా అన్నారు. “భూపరిమితి అనేది అవసరం. కేవలం కమతాల పరిమితి మాత్రమే భూమిలేని వారి సమస్యను పరిష్కరించకపోయినా పరిమితి అనేది అవసరం. అయితే ఈ విషయమై కొంతకాలంపాటు ఎట్టి నిర్ణయమూ చేయకుండా వున్నాం. కాని కాంగ్రెసు నియమించిన ఉన్నతాధికార సంఘ ప్రతిపాదన ప్రాతిపదిక మీద ఇప్పుడీ నిర్ణయం తీసుకున్నాం” అని అన్నారు.

నాగపూర్ తీర్మానంపై చర్చతోపాటు, బడ్జెట్ పైన కూడా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చర్చ కొనసాగించింది. శ్రీ ఫిరోజ్ గాంధీ నేడుకూడా పొదుపు ఆవశ్యకతనుగూర్చి నొక్కిచెప్పారు.

[illegible] గనుక ఖర్చు తగువిధంగావుంటే, ఇప్పుడు వృథాఅయ్యే 50 కోట్ల రూపాయల [illegible] అవుతుండని, [illegible] ఉంటుందన్నారు. 1957-58 సంవత్సరంలో బడ్జెటులోని “ఇతరత్రా పన్నుల” ద్వారా వచ్చేది రు. 9 కోట్లువుంటే ఈ మొత్తాన్ని వసూలుచేసేందుకై రు. 3 కోట్లు ఖర్చు అయిందన్నారు. అలాగే 1959-60 సంవత్సరంలో అవే పన్నుల నుండి వచ్చిన ఆదాయం రు. 11 కోట్లుంటే, ఈ మొత్తంవసూళ్ళకయిన ఖర్చు రు. 5 కోట్ల రూపాయలని శ్రీ గాంధీ వివరించారు. కాబట్టి, ఎంత అవసరంగా ఆదాయం లభించినా, అవంతా పన్నులు వసూలు చేసే యంత్రాంగమే మింగేస్తోందన్నారు.

అలాగే ఆదాయపుపన్ను విషయంలో కూడా, ఆదాయం రు 5 కోట్లు వరకూ వుంటే వీటి వసూళ్ల కయ్యేఖర్చు కోటి రూపాయలకు మించి జరిగిందన్నారు. “ఇటువంటి దండుగమారి ఖర్చులన్నింటిని అదుపులో పెట్టకుండా, అసలే ఉక్కిరిబిక్కిరవుతున్న వారిపై మరిన్ని పన్నులు విధించడానికే మనం పూనుకొంటున్నాం” అని శ్రీ ఫిరోజ్ గాంధీ హెచ్చరించారు.

మధ్యలో శ్రీ నెహ్రూ జోక్యం కల్పించుకొని, “ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి చూస్తారు లెండి” అన్నారు.

నాగపూర్ తీర్మానాన్ని గూర్చి శ్రీ నెహ్రూ సమీక్ష చేయడానికి ముందు మరో నలుగురు సభ్యులు ఆ తీర్మానాలపై ప్రసంగించారు.

## అమెరికా నుండి మరికొంత వివరణ వస్తోందట!

న్యూఢిల్లీ, మార్చి 14

[illegible] పాకిస్తానుల [illegible] ద్వైపాక్షిక సంధి విషయ[illegible] శ్రీ [illegible] నేడిక్కడ [illegible] పార్లమెంటరీపార్టీ విదేశాంగ వ్యవహారాల స్థాయీసంఘ సమావేశంలో మాట్లాడుతూ చెప్పినట్లు తెలుస్తోంది.

సమావేశ చర్చల్లో దక్షిణ మాల్దీవుల్లో వచ్చిన తిరుగుబాటు, కామెరూన్ స్వాతంత్ర్యం, ఎన్నికలు; భారత, సింహళ దేశాలమధ్య ప్రధానసమస్యలు మున్నగు అనేక అంతర్జాతీయ విషయాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## జలంధర్‌లో 20 మంది అరెస్టు

జలంధర్, మార్చి 14

పంజాబ్ ప్రభుత్వం విధించిన అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటం సందర్భంలో 20 మంది వ్యక్తులు నేడిక్కడ అరెస్టయినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

వీరిని ‘విచారించి’, ఒక్కొక్కరికి రు. 200 లు జరిమానా విధించినట్లు, ఈ మొత్తం చెల్లించకపోయిన పక్షంలో 2 నెలల జైలుశిక్ష అనుభవించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

### ముఖ్యమంత్రి బెదరింపు

ఎట్టి పరిస్థితుల్లోను ప్రభుత్వం ‘శాంతి భద్రతల్ని, కాపాడుతుందని, ఈ పరిహారం రాష్ట్ర శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా సహించమని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ ఖైరాన్ నేడొక ప్రకటన చేశారు.

ఇక్కడికి 30 మైళ్ళ దూరంలో వున్న ఫిలాల్‌పూర్‌లో ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ ఖైరాన్ పై హెచ్చరిక చేశారు. అభివృద్ధి పన్ను ఎందుకు విధించామో ప్రజలు అర్థం చేసుకోవాలనీ, రాష్ట్రాభివృద్ధిని ‘ఆటంకపరచే’ ఎట్టి పరిస్థితులనూ కల్పించరాదని ఆయన కోరారు.

[illegible] రేటును మాత్రమే [illegible] కాక, నీటివనరులను కనిపెట్ట[illegible] ద్వారా ప[illegible] విచారణ [illegible] చేశారు.

బాగ్దాద్, మార్చి 14

క్రిందటి వారాంతాన మోసుల్ ప్రాంతంలో జరిగిన తిరుగుబాటులో దాదాపు 200 మంది చనిపోయారని, అనేకమంది గాయపడ్డారని బాగ్దాద్ పత్రిక “అల్ థవారా” నేడు ప్రకటించింది.

## సోవియట్ ప్రతినిధివర్గానికి శ్రీనగర్‌లో ఘన స్వాగతం

శ్రీనగర్, మార్చి 14

ఎ. ఎ. అంద్రియేవ్ నాయకత్వాన సోవియట్ ప్రభుత్వ సౌహార్ద ప్రతినిధివర్గం నేడిక్కడికి వచ్చిన సందర్భంలో 50 వేల మంది ప్రజలు వారికి ఘనస్వాగత మిచ్చారు.

అంద్రియేవ్ కాశ్మీర్‌ను భారత రిపబ్లిక్‌కు ఉత్తరంగావున్న రాష్ట్రమని అభివర్ణించారు.

శ్రీనగర్ విమానాశ్రయం నుండి ప్రభుత్వ అతిథి భవనం వరకు వున్న మొత్తం ఏడుమైళ్ళ పొడవునా వందలాది తోరణాలతోను ప్రధాని నెహ్రూ, కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ చిత్రపటాలతోనూ మనోహరంగా అలంకరించారు. ఈ ఏడు మైళ్ళ పొడవునా వేలాది ప్రజలు స్నేహ సౌభ్రాతృత్వాన్ని చాటే నినాదాలతో సోవియట్ ప్రతినిధివర్గానికి ఘన స్వాగత మిచ్చారు.

శ్రీనగర్‌లో ప్రతినిధివర్గం మూడు రోజులపాటు వుంటుంది. ఈ మూడు రోజులలో వీరు ప్రభుత్వ అతిథి భవనంలోనే వుంటారు.

ప్రతినిధి వర్గానికి స్వాగతం లభించిన ఈ మార్గమధ్యంలో అక్కడక్కడా [illegible] “[illegible]” [illegible] కాములు ఎదురైనారు.

విమానాశ్రయంవద్ద సోవియట్ ప్రతినిధివర్గానికి స్వాగత మిచ్చిన వారిలో కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్, [illegible] మంత్రులు, [illegible] పాంత [illegible] లకు స్వాగతమిచ్చారు.

ప్రతినిధివర్గానికి స్వాగతోపన్యాస మిస్తూ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ ప్రతినిధివర్గ సభ్యుల్ని “పంచశీల అనుయాయులు” గాను, శాంతి స్నేహాలలో దృఢ నమ్మకస్తులుగాను అభివర్ణించారు. ఈ పంచశీలాల ప్రధాని నెహ్రూ తన యావజ్జీవితాన్ని అంకిత మొనర్చారన్నారు”.

శ్రీ బక్షీ ప్రసంగానికి సమాధానమిస్తూ రష్యన్ ప్రతినిధివర్గ నాయకుడు అంద్రియేవ్, భారత రిపబ్లిక్‌కు ఉత్తర రాష్ట్రంగావున్న కాశ్మీర్‌లోని శ్రీనగర్ మహానగర ప్రజలకు సోవియట్ ప్రజల గాఢమైన, స్నేహపూర్వకమైన సుభాశీస్సుల్ని అందజేస్తున్నామన్నారు. ఈ శుభాశీస్సులు శాంతిపరమైన మిత్రులుగానే కాకుండా అత్యంత సన్నిహిత యిరుగుపొరుగు వారిగాకూడా అందజేస్తున్నామన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: “స్నేహపూర్వక సహకారం అనే ఉత్కృష్టభావం భారత - సోవియట్ దేశాల మధ్య సంబంధాలకు చక్కనివంటివి. [illegible] దేశ ప్రజలు భారత ప్రజల్ని [illegible] సం జరిపే పోరాటంలో నమ్మదగిన వాస్తవమిత్రులుగా భావిస్తున్నారు.”

“భారతదేశంలో భాగమైన జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం వర్ధిల్లుగాక”, “భారత, సోవియట్ ప్రజల మైత్రి వర్ధిల్లుగాక”, “[illegible] వర్ధిల్లుగాక” అన్న నినాదాలతో అంద్రియేవ్ తన ప్రసంగాన్ని ముగించారు.

## అమ్మకం పన్ను విధింపు

### రాష్ట్రశాసనసభలో చర్చ

హైదరాబాద్, మార్చి 13

(అమ్మకంపన్ను పద్దుపై రాష్ట్ర శాసనసభలో జరిగిన చర్చవివరాలను నిన్న కొన్ని అందించాం. ఇప్పుడు మరికొన్ని వివరాలను పాఠకులకు అందిస్తున్నాం—సం)

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ, పెద్దపెద్ద ఎద్దులపైన అమ్మకం పన్నును రద్దు చేయాలన్నారు.

శ్రీ గోపాలరెడ్డి (కాం): పన్ను ఎగవేతలు జరుగుతున్నా పోలీసువారు, అమ్మకంపన్ను వసూలు చేసే అధికారులూ [illegible] రని విమర్శించారు. పన్ను ఎగవేతల్ని గూర్చిన సమాచారాన్ని సేకరించడానికి స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.

[illegible] కమ్యూనిస్టు [illegible] చేస్తున్నారు కాబట్టి రైతులు [illegible] పన్ను చెల్లించాలని ప్రభుత్వం అంటోంది కాని, చెరుకు రైతులపై ఒకే సారి పన్ను విధించడం ధర్మంఅన్నారు.

గృహనిర్మాణానికిగాను ఒక్క గెజెటెడ్ ఉద్యోగులకుమాత్రమే పరపతి సౌకర్యం లభిస్తోందని, ఈ సౌకర్యాన్ని క్రింది తరగతి ఉద్యోగులకుకూడా కల్గించడం అవసరమని అన్నారు.

మున్సిపాలిటీలలోనూ, మేజరు పంచాయితీలలోనూ కొత్తగానీటి సౌకర్యాల్ని కల్పించే పథకాలకు యిప్పటికంటే ఎక్కువ ధనాన్ని కేటాయించాలని శ్రీ విశ్వేశ్వర్రావుగారు కోరారు. విజయవాడలో మంచినీటి సౌకర్యాల్ని త్వరగా కల్పించాల్సిన అవసరం వుందన్నారు. సరిగ్గా కృష్ణ ప్రక్కనే నివసిస్తున్న ప్రజలకు మంచినీరు దొరక్క యిబ్బంది పడ్డం నిజంగా శోచనీయమన్నారు.

జాయింటు పట్టాదారులైన రైతులకు కూడ తక్కావీ అప్పులుమంజూరు చేయాలని, ఏప్రిల్ నాటికి ఈఅప్పుల్ని అందుబాటులోకి తేవడం అవసరమని శ్రీ విశ్వేశ్వరరావుగారు చెప్పారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. గోపాలకృష్ణగుప్త మాట్లాడుతూ, అమ్మకం పన్ను ఉద్యోగులలో లంచగొండితనం పెరిగిపోయిందని తీవ్రంగా విమర్శించారు. తక్కావీ ఋణాల్ని రైతులకు సకాలంలో అందజేయాలన్నారు.

శ్రీ బసవమానయ్య (స్వ): పేద ప్రజలు వాడే ఆహారంపైన అమ్మకం పన్ను కూడదన్నారు. ఒకదఫాయే పన్ను విధించాలన్నారు. ఆదాయం తగ్గుతుందనే సాకుతో ప్రభుత్వం పన్నును రెండు దఫాలుగా విధించాలనుకుంటుంది. ఇటువంటి పన్నుల విధానాన్ని సవరించాలన్నారు.

శ్రీ పి రామాచారి (కాం): వేరుసెనగమీద రెండు దఫాలుగా విధించే పన్ను (డబుల్ టాక్స్)ను రద్దు చేయాలని కోరారు.

శ్రీ ఎన్. రాములు (డెమో): అమ్మకం పన్నును పెంచడం అంటే ప్రజలపై మరింత భారం మోపడమన్న మాటే నన్నారు. 1955 లో అమ్మకం పన్నుద్వారా వచ్చిన ఆదాయం 3 కోట్ల రూపాయలు మాత్రమే నన్నారు. గత నాలుగు సంవత్సరాల్లోను ఈ మొత్తం 10 కోట్లకు పెరిగిందన్నారు.

ఆహార ధాన్యాలపై ఒక నయాపైసా చొప్పున అమ్మకం పన్నును పెంచడమంటే వాడకందారుపై మరింత బరువు వేయడమే. ప్రభుత్వం వసూలుచేసే ఈ ఒక్క నయాపైసాయే వర్తకుడికి లాభం.

ఆహార ధాన్యాలపై అమ్మకం పన్నును రద్దుచేయాలని శ్రీరాములుగారు కోరారు.

ఇప్పుడున్న అమ్మకం పన్ను యంత్రాంగాన్ని పటిష్టంచేయడంవల్ల పన్నుల్ని పెంచకుండానే ఆదాయాన్ని పెంచుకోవచ్చునన్నారు. కుటీర పరిశ్రమల్లో తయారవుతున్న అగ్గిపెట్టెలపై వసూలు చేసే ఎక్సైజ్ సుంకంమీద విధించే అమ్మకం పన్నును రద్దుచేయాలన్నారు. (వి వి)

## ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల మహాసభ ఏప్రిల్ 28 న

హైదరాబాద్, మార్చి 15

ఆంధ్ర ప్రదేశ్ పాత్రికేయసంఘ వార్షిక మహాసభను వచ్చే ఏప్రిల్ నెల 28 వ తేదీన కొత్తగూడెంలో జరపడానికి నేటి ఉదయం యిక్కడ సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ పాత్రికేయ సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

మహాసభకు అధ్యక్షత వహించవలసిందిగా “ఆంధ్రపత్రిక” మాజీ సంపాదకులైన శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావుగారిని, మహాసభ ప్రారంభకులుగా “విశాలాంధ్ర”పత్రిక సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారిని ఆహ్వానించాలని కార్యవర్గం నిశ్చయించింది.

తర్వాత సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, భారత పాత్రికేయ సమాఖ్య వార్షిక మహాసభకు పదిమంది ప్రతినిధుల్ని ఎన్నుకున్నారు. ఈ మహాసభ రెండవ వారంలో బెంగుళూరులో జరుగనున్నది.

సర్వసభ్య సమావేశం శ్రీయుతులు బి. సోమయాజులు, ఆర్. ఎ. రామన్ గార్లను ఫెడరల్ కార్యవర్గంలోకి ఎన్నుకున్నది.

హైదరాబాద్ “[illegible]” పత్రిక”కు చెందిన పాత్రికేయులు, [illegible] వేశం అభినందించింది. అలాగే ఉత్తర ప్రదేశ్ పాత్రికేయుల చర్యనుకూడా అభినందించింది.

## ఉత్తర నైగీరియాకు స్వపరిపాలన

లేగోస్, మార్చి 14

ఉత్తర నైగీరియాకు రేపు ప్రాంతీయ స్వపరిపాలనాధికారం లభించనున్నది. గతంలో సామూలో సామ్రాజ్యాన్ని బ్రిటన్ 56 సంవత్సరాల క్రితం జయించింది. ఈ 56 వ వార్షికోత్సవ సందర్భంలోనే బ్రిటన్ ఉత్తర నైగీరియాకు స్వపరిపాలన యివ్వనున్నది.

రేపు బ్రిటిష్ గవర్నర్ సర్ గావిన్ బెల్ ఆసనున్న కార్యనిర్వాహక సమితి అధ్యక్షపదవిని ప్రాంతీయ ప్రధానియైన అలా అహ్మదు బెల్లోకి అప్పగిస్తారు.

ఉత్తర నైగీరియా జనాభా ఒకకోటి 70 లక్షలు. ఉత్తర నైగీరియా వైశాల్యం ఇంగ్లాండు, వేల్సుల వైశాల్యానికి అయిదురెట్లుంటుంది. 1957 లో లండన్‌లో జరిగిన రాజ్యాంగసభ చర్చల పర్యవసానమే ఈ స్వపరిపాలనాధికారం. ఈ సభకు నైగీరియా రాజకీయ నాయకులంతా హాజరైనారు.

ఇంతకుముందే నైగీరియా [illegible] ప్రాంతాలకు స్వపరిపాలనాధికారం లభించింది. అయితే [illegible] లాండ్‌లో ఆఫ్రికన్లపై జరిగే రక్తపాతాన్ని ఆపవలసిందిగా బ్రిటిష్ విద్యార్థులు పార్లమెంటుకు విజ్ఞప్తి చేశారు.

## రిక్షాల తగ్గింపుకు నిరసన

హైదరాబాద్, మార్చి 14

రిక్షాల సంఖ్యను క్రమేణా తగ్గించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి తీవ్ర ఆందోళనను వ్యక్తంచేస్తూ సైకిల్ రిక్షా రవాణా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఒక పత్రికా ప్రకటన చేశారు.

ప్రతిసంవత్సరమూ రిక్షాల సంఖ్యను తగ్గించివేయాలని భారత ప్రభుత్వం ఇటీవల ఒక ఉత్తర్వులో తెలిపింది.

రిక్షా కార్మికులకు మరో ప్రత్యామ్నాయ జీవనాన్ని చూపనిదే, అలాగే రిక్షాలతో సమానమైనటువంటి మరో సౌకర్యాన్ని ప్రజలకు కల్గించేంతవరకూ ప్రభుత్వం ఈ చర్యను వాయిదా వేయాలని ఆ ప్రకటనలో వుంది. (వి. వి)

## మార్చి 16న కేంద్ర ప్రభుత్వోద్యోగుల ‘శాంతియుతఆందోళన’

### ఉద్యోగులసమాఖ్య కార్యదర్శి ప్రకటన

నాగపూర్, మార్చి 14

వేతనాల సంఘ నివేదికను తక్షణమే ప్రకటించాలన్న తమ కోర్కెను కేంద్ర ప్రభుత్వం గనుక అంగీకరించని పక్షంలో కేంద్రప్రభుత్వ ఉద్యోగులంతా మార్చి 16 నుండి “శాంతియుత ఆందోళనను” జరుపనున్నారని కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.ఎస్. రాజన్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

మార్చి 17 నుండి “తంతి ఉద్యమం”లో పోరాటం ప్రారంభమవుతుందని ఈ సమయంలో భారతదేశంలోని ఉద్యోగుల సమాఖ్యకు చెందిన తొమ్మిదిశాఖలూ ప్రధాని నెహ్రూకు, కేంద్ర రవాణా మంత్రికి, వేతన సంఘ అధ్యక్షునికి టెలిగ్రాములు పంపుతారని శ్రీ రాజన్ అన్నారు.

ఈ ఉద్యమం తర్వాత మే ఒకటవ తేదీన “వేతన నిరాకరణ ఉద్యమం” ప్రారంభమవుతుందని ఆయనఅన్నారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వోద్యోగులంతా వేతనాలను తీసుకో నిరాకరిస్తారన్నారు.

అప్పటికీ కేంద్రప్రభుత్వం గనుక ఉద్యోగుల కోర్కెల్ని లక్ష్యపెట్టకపోతే ఆ తర్వాత తీసుకోవల్సిన చర్యల్ని గూర్చి ఉద్యోగుల సమాఖ్య నిర్ణయిస్తుందని శ్రీ రాజన్ తెలిపారు.

## ఉత్తరప్రదేశ్‌లో దినపత్రికల సమ్మె

లక్నో, మార్చి 14

ఉత్తరప్రదేశ్ పాత్రికేయుల సంఘ కార్యాచరణ సమితి యిచ్చిన పిలుపు నందుకొని రాష్ట్రంలోని ప్రధాన నగరాలనుండి వెలువడే యింగ్లీషు, ప్రాంతీయ భాషా దినపత్రిక కార్యాలయాలన్నీ “పత్రిక రోజు” సందర్భంలో నేడు మూసివేయబడ్డాయి.

“అమృతబజార్ పత్రిక” యాజమానులకు, ఉత్తరప్రదేశ్ పాత్రికేయుల సంఘానికి మధ్య రాజీ సంప్రదింపులు విఫలమైనట్లు గతరాత్రి ఒక ప్రకటన వెలువడింది.

లక్నోలోని అయిదు దినపత్రికలు - “నేషనల్ హెరాల్డ్”, “ది పయనీర్” “ది నవజీవన్” మరో మూడు పత్రికలు అల్హాబాద్ పత్రిక ఉద్యోగుల సమ్మెకు సానుభూతిగా తమ కార్యాలయాల్ని మూసివేశాయి.

న్యూఢిల్లీ, మార్చి 15

అల్హాబాద్ పత్రిక వివాదాన్ని జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించమంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వివాదంలో జోక్యం కల్పించుకోవలసిందిగా నిన్న యిక్కడ ఢిల్లీ పాత్రికేయుల సంఘమూ, ఢిల్లీ పత్రికోద్యోగుల సమాఖ్య సంయుక్తంగా ఏర్పాటు చేసిన బహిరంగసభ కోరింది.

## బాగ్దాద్ రేడియో హెచ్చరిక

లండన్, మార్చి 15

దేశ భద్రతకు వ్యతిరేకంగా ఎవరు కుట్ర పన్నినా ఇరాక్ ప్రభుత్వం ఎట్టి తీవ్ర చర్యలను గైకొనడానికి వెనుదీయబోదని బాగ్దాద్ రేడియో నేటిరాత్రి ఒక ప్రకటనలో హెచ్చరించింది.

నిన్నసిరియారాజధానిడమాస్కస్‌లో మాట్లాడుతూ అధ్యక్షుడు నాజర్ ఇరాక్ కమ్యూనిస్టులపైన, ఇరాక్ ప్రధాని అబ్దుల్ కరీం కాశింపైన చేసిన నిందారోపణలను వ్యాఖ్యానిస్తూ బాగ్దాద్ రేడియో పైవిధంగా చెప్పింది.

## పెదనందిపాడు హైలెవెల్ ఛానల్

న్యూఢిల్లీ, మార్చి 11

లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ టి. నాగిరెడ్డి, ఉగ్గరాజు [illegible] అడిగిన ఒక ప్రశ్నకు నీటిపారుదలశాఖా మంత్రి హఫీ సమాధానమిస్తూ “పెదనందిపాడు హైలెవెల్ ఛానల్ స్కీముకు, దానికి సంబంధించిన ఎట్టి మేప్లను ఆంధ్ర ప్రభుత్వం కేంద్రానికి పంపలేదని అందుచేత ఈ స్కీమును అంగీకరించే సమస్య ఉదయింపద”ని తెలియజేశారు.

## బాంకాక్‌కు రాష్ట్రపతి పయనం

కలకత్తా, మార్చి 15

భారతరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం యిక్కడినుండి బాంకాక్‌కు విమానంలో బయల్దేరి వెళ్ళారు. ఇండో-చైనా రాష్ట్రాలలో రాష్ట్రపతి పన్నెండు రోజులపాటు పర్యటిస్తారు.

## .పాక్-అమెరికా సైనిక సంధి శాంతికి ప్రమాదం

### బక్షీ అబ్దుల్ రషీద్ ప్రకటన

శ్రీనగర్, మార్చి 14

కాశ్మీరు జాతీయ కాన్ఫరెన్స్ కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడూ, జనాబ్ బక్షీ అబ్దుల్ రషీద్, నిన్న జాతీయ కౌన్సిలు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, పాకిస్తాన్ - అమెరికా సైనిక సంధిని ఖండించారు. ప్రపంచశాంతికి ఈ సంధి ముప్పు తెస్తుందనీ, ప్రజాస్వామ్య పునర్నిర్మాణంలో నిమగ్నులైవున్న ఆసియా దేశాలను భయపెట్టడానికే ఈ సంధి ఉద్దేశించబడిందనీ అన్నారు.

## భారీ,లఘుపరిశ్రమల మధ్య సమన్వయం

### కేంద్ర మంత్రి వివరణ

మద్రాసు, మార్చి 15

దేశంలోని పరిశ్రమలన్నీ నూతన సాంకేతిక విలువలకు తగ్గట్లు సమానమైన సమాజీకమైన అభివృద్ధిని సాధించాలని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయి షా నేడొక సందర్భంలో మాట్లాడుతూ అన్నారు.

లఘుపరిశ్రమలలో సహాయ నిరాకరణచేసే విధానానికి భారీపరిశ్రమలు స్వస్తిచెప్పాలన్నారు. విడిభాగాలు తయారు చేయడానికి అవి సిద్ధం కావాలన్నారు. అలా తయారుచేయడంవల్ల వస్తు నాణ్యంలోగాని, ధరల విషయంలోగాని భారీ పరిశ్రమల కేమీ నష్టం కలుగబోదన్నారు.

పైగా ఆర్థికంగా లాభదాయకమని చెప్పారు.

* * *

పెకింగ్‌లోని 12 బట్టల మిల్లులు ఫిబ్రవరి కోటానుమించి ఉత్పత్తి చేసినట్టు వార్త.

విశాలాంధ్ర

సోమవారం 16-3-1959

## విద్యాశాఖ విశిష్టత !

ధరలు పెరిగినందున కేటాయించిన డబ్బు చాలలేదని చాలామంది మంత్రులు, ప్రభుత్వశాఖలు ఆందోళన చెందుతుండగా రెండవ ప్రణాళికలో తమకు కేటాయించిన మొత్తాన్ని తగ్గించమని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రి కోరుతున్నారు. అదే వారి విశిష్టత !

విద్యాభివృద్ధికి మొత్తం ఐదు సంవత్సరాలలోనూ రు 1279 లక్షలు కేటాయించబడి వుండగా విద్యాశాఖా మంత్రి గత మూడు సంవత్సరాల్లోనూ ఖర్చుపెట్టిందిగాని, వచ్చే సంవత్సరం వెచ్చించ దలచుకొన్నదిగాని, అందులో సగానికి లోపే. ఇక కేటాయించిన మొత్తాన్ని తగ్గించమనడం కంటె చేయగలిగిందేమున్నది ?

పోనీ ఆంధ్రదేశంలో విద్యాభివృద్ధి బాగా వున్నదా అంటే అదీ లేదు. ప్రణాళిక లక్ష్యాలు తలకు మించివున్నవా అంటే అదీ వాస్తవం గాదు. ప్రాథమిక విద్యాస్థాయిలో 6-11 సంవత్సరాల మధ్య పిల్లలు రెండవ ప్రణాళిక ప్రారంభం నాటికి ఆంధ్రలో నూరింట 54.7 మంది, తెలంగాణాలో నూరింట 7.7 మంది పాఠశాలలకు వెళ్తున్నారు. రెండవ ప్రణాళిక సంఖ్యను 58.2 శాతంవరకూ, 8 శాతంవరకూ పెంచదల[illegible] అలాగే 11-14 సంవత్సరాల వయసు పిల్లలలో చదువు[illegible] సంఖ్యను ఆంధ్ర[illegible] నుండి [illegible] శాతం వరకూ, తెలంగాణాలో 13.2 నుండి 15.2 శాతం వరకు పెంచడానికి ప్రణాళికలక్ష్యంగా పెట్టుకున్నది. కాగా సెకండరీ విద్యాస్థాయిలోనున్న 14-17 సంవత్సరాల మధ్యవారిలో చదువుకునేవారి సంఖ్యను ఆంధ్రప్రాంతంలో 8.8 నుండి 10.2 శాతం వరకూ, తెలంగాణాలో 6 5 నుండి 7 శాతం వరకూ పెంచాలనుకున్నది.

ప్రాథమిక పాఠశాలల్లో రెండవ ప్రణాళికా కాలంలో 3 లక్షల 92 వేల మంది పిల్లలను చేర్చుకోవలసి వుండగా, మొదటి మూడు సంవత్సరాల్లోనూ - అంకెలన్నీ సరిగానే వున్నాయనుకుంటే- చేర్చుకొన్నది ఒక లక్షా 15 వేల మందిని మాత్రమే. ఇప్పటికి 4460 గ్రామాల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు సహితం లేవని విద్యాశాఖ మంత్రిగారే వెల్లడించారు.

జీతాలు ఎక్కువ చెల్లించుకొని, నానాఅవస్థలుపడి ఎస్. ఎస్. ఎల్. సి. వరకూ వచ్చిన విద్యార్థుల సంఖ్యలో సహితం నూరింట 70 మంది పరీక్షల్లో తప్పుతున్నారు. ఉపాధ్యాయులకు జీతాలు తక్కువ. ఒక్కొక్క ఉపాధ్యాయునికీ కేటాయించిన విద్యార్థుల సంఖ్య ఎక్కువ. వీటిని సరిదిద్ది స్థాయిని పెంచడానికి బదులు విద్యాశాఖా మంత్రి, సంఘాలు పెట్టుతున్న ఉపాధ్యాయులపై కారాలు మిరియాలు నూరుతూ కాలక్షేపం చేస్తున్నారు.

పాఠ్యపుస్తకాలను జాతీయం చేయాలని, ప్రాథమిక పాఠశాలలన్నింటినీ ప్రభుత్వమే నిర్వహించాలని కుప్పుస్వామి కమిటీ సిఫార్సు చేసింది, ప్రభుత్వం అంగీకరించింది 1954 వ సంవత్సరంలో. కాని ఇంతవరకు-జాతీయం అయింది-అదీ అనేక తప్పులతో - 5 వ తరగతి పుస్తకం ఒక్కటే. ఈరానున్న సంవత్సరానికి 1 వ తరగతి పుస్తకం కూడా జాతీయం అవుతుంది. ఈ లెక్కను పదకొండు తరగతుల పుస్తకాలు జాతీయం కావటానికి మరో 9 సంవత్సరాలు జరగాలి.

ప్రాథమిక పాఠశాలలను జాతీయం చేసే కార్యక్రమం కూడా యిప్పటికి అయిదు జిల్లాల్లోనే-అందులో కొన్నింటయీ మధ్యనే-ప్రారంభమైంది. ఆంధ్ర ప్రాంతంలో గల మిగతా ఆరుజిల్లాల్లోనూ ఒక సంవత్సరంలోనే ప్రారంభిస్తామని ఇప్పుడు ప్రకటిస్తున్నారు. ప్రారంభం జరుగుతుందేమోగాని పూర్తయ్యేది ఎప్పటికనేదే ప్రశ్న.

ఉచిత విద్యావసతి ఏర్పాట్ల విషయంలో సహితం పురోగమనం లేదు. తోటి బొంబాయి ప్రభుత్వం సాలుకు రు 900 లు లోపు ఆదాయం వచ్చే కుటుంబాలలోని పిల్లలకు అన్ని స్థాయిలలోనూ ఉచిత విద్యావసతిని ప్రకటించింది. కాగా మొదటి మూడు ఫారములకు పరిమితమైన ఉచిత విద్యావసతి ఆంధ్రప్రదేశ్ లో అప్పే నిలిచివుంది.

ఒకవైపు కళాశాలా విద్యార్థుల సంఖ్య గత సంవత్సరం తగ్గిపోయింది. మరోవైపు ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు యిస్తున్న గ్రాంటులను ఇప్పుడు తగ్గించింది. విశ్వవిద్యాలయ పరిపాలనలో తలదూర్చి పెత్తనం [illegible] విషయంలోగల [illegible] వాటిని అభివృద్ధిచేసే విషయంలో ప్రభుత్వం చూపడం లేదు. సాంకేతిక విద్యాశాఖలను పెంపొందించే విషయంలో సహితం అనుకున్న మొత్తాన్ని ప్రభుత్వం ఖర్చుపెట్టలేకపోయింది.

ఈపరిస్థితుల్లో విద్యాశాఖా మంత్రి కేటాయించిన మొత్తాన్నే తగ్గించాలని వాదిస్తున్నారు. మొత్తం ఖర్చుతో పోల్చితే విద్యాభివృద్ధికి కేటాయించిన డబ్బు ఎక్కువ కూడా కాదు. రెండవ ప్రణాళికకు మొత్తంచేసే ఖర్చులో ఆ కేటాయింపు 8 శాతానికి లోపుగానే వున్నది.

విద్యాశాఖలో పరిస్థితులు యింత అధ్వాన్నంగా వుండగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంలో "రెండేళ్ళ సమీక్ష"నిస్తూ ప్రభుత్వం "విద్యారంగంలో సర్వతోముఖ పురోగమనం జరిగింద"ని ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగించక మానదు.

ఆత్మసంతృప్తి వదలి త్వరితంగా విద్యాభివృద్ధి కలిగించే మార్గాన్ని, కేటాయించిన మొత్తాన్నయినా సద్వినియోగం చేసే పద్ధతినీ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి.

---

న్యూఢిల్లీ, మార్చి 1[illegible]

మాస్టర్ తారాసింగును పంజాబ్ ప్రభుత్వం వారంటు లేకుండా అరెస్టు చేసిన విషయమై ప్రధాని [illegible] తెలపాలని గతరాత్రి ఢిల్లీలో [illegible] సమావేశం జరిపిన [illegible] కార్యవర్గం [illegible] తెలుస్తోంది.

ఇందుకు ప్రధాని మార్చి 26 లోగా సమాధానం చెప్పవలసిందిగా కార్యవర్గం ప్రధానికి పంపే తీర్మాన పాఠంలో కోరనున్నది

---

# బియ్యం కొనుగోలుపై కమిషన్ నివేదికను కేరళ ప్రభుత్వం నిరాకరించటానికి కారణం

## పాతకాలపు పద్ధతులతో పరిశీలించడమేనని శాసనసభకు సమర్పించిన రిపోర్టులో వివరణ

త్రివేండ్రం, మార్చి 13

కేరళ ప్రభుత్వం మద్రాసులో బియ్యం కొనుగోలు చేయటంద్వారా కమ్యూనిస్టుపార్టీకి డబ్బు సంపాదించినట్లు అక్కడి ప్రతిపక్షాలు గగ్గోలు చేయటం, దానిపై విచారణకు ఒక న్యాయాధిపతిని కమిషన్‌గా నియమించటం ఆయన నివేదిక సమర్పించటం పాఠకులకు తెలిసిందే.

ఆ నివేదిక ప్రకారం ప్రతిపక్షాల ఆరోపణ నిరాధారమని తేలినప్పటికీ, మిగతా సూత్రీకరణలవిషయంలో కమిషన్ అవలంబించిన విధానాన్ని మాత్రం కేరళ ప్రభుత్వం అంగీకరించలేదు.

అందుకుగల కారణాలను వివరిస్తూ కేరళ ప్రభుత్వం శాసనసభకు సమర్పించిన రిపోర్టులోని ముఖ్యాంశాలను పాఠకుల ఉపయోగార్థం యీ దిగువ ప్రచురిస్తున్నాం — సం.

కేరళ ప్రభుత్వ ప్రకటనలో ఈ క్రింది అంశాలున్నాయి.

కేరళ ప్రభుత్వం 1957 చివరి భాగంలో చౌకడిపోలకు బియ్యం కొనవలసిన అవసరం ఏర్పడింది. అందు నిమిత్తం మద్రాసులోని టి. శ్రీరాములు, పి. సూర్యనారాయణ అండ్ కంపెనీతో ఒక ఒడంబడిక కుదుర్చుకుంది.

ఈ ఒడంబడికద్వారా కమ్యూనిస్టు పార్టీకి డబ్బు సంపాదించుకున్నట్లు అక్కడి ప్రతిపక్షాలన్నీ పెద్ద గగ్గోలు లేవదీశాయి. ఈ ప్రచారం నిరాధారమని, కేవలం దురుద్దేశంతో సాగించబడుతున్నదనీ కేరళ ప్రభుత్వానికి తెలుసు.

అయినా ఈ ఒడంబడిక వ్యవహారాన్ని గురించి న్యాయమూర్తి శ్రీ పి. టి. రామన్ నాయర్ తో ఒక విచారణ కమిటీవేసి (1) బియ్యం కొనుగోలు అవసరమేనా ? (2) ఈ కొనుగోలులో నివారించదగిన నష్టమేమైనా సంభవించిందా ? అనే విషయాలపై నివేదిక సమర్పించవలసిందిగా కోరిం[ది]. ఆకమిషను రిపోర్టుప్రభుత్వానికిఅందింది.

మద్రాసు కంపెనీద్వారా కొన్న బియ్యానికి చెల్లించిన సొమ్ము మొత్తమంతా [illegible], అసలు చెల్లించిన సొమ్ము, అంకెలలో కనుపించే దానికన్నా తక్కువనీ, ఆ రెండు మొత్తాల మధ్యగల తేడా సొమ్మును కమ్యూనిస్టుపార్టీ పుచ్చుకున్నదని ప్రతిపక్షపు [illegible] ఆరోపణ.

[illegible] నిజంకాదనీ, దానికి తగిన [illegible] లెక్కలలో [illegible] నివేదికలో [illegible].

రెండవ పట్టు బియ్యానికి ధరచెల్లిస్తే మొదటిపట్టు బియ్యాన్ని సరఫరా చేశారనేది రెండవ ఆరోపణ.

ఈ ఆరోపణకుకూడ సాక్ష్యంలేదనీ, వచ్చిన సాక్ష్యం ఇందుకు విరుద్ధంగా ఉన్నదనీ కమిషన్ అభిప్రాయ పడింది.

"మా ముందున్న ఆధారాలను బట్టి, మొత్తం బియ్యం నాణ్యమైనవి కావనిగానీ నాణ్యమైనవనిగానీ చెప్పేందుకు వీలుపడదు. 450 వ్యాగన్ల బియ్యంలోనూ 6 వ్యాగన్ల బియ్యం నాసిగా ఉంది." అని నివేదిక తెలియజేసింది. అందువలన నాసిరకం బియ్యానికి, నాణ్యమైన బియ్యపుధర చెల్లించేందుకు కుట్ర జరిగిందన్న ఆరోపణ రుజువుకాలేదు.

తరుగులోకూడ ఏమీ తేడా లేదన్నారు. మామూలుగా 100కి 2 పాళ్లుంటుందనీ, ఇందులోనూటికి, 1.1మాత్రమే తరిగిందనీ అన్నారు.

"అయినప్పటికీ, నివారించదగిన నష్టం ప్రభుత్వానికి సంభవించిందనే నిర్ణయానికి కమిషన్ వచ్చింది. అంతకంటె తక్కువ ధరకు బియ్యం దొరికే పరిస్థితుల్లో, ప్రభుత్వం బస్తా 1కి ఒక రూపాయి అదనంగా చెల్లించింది. దానివలన రు 68,000 లు అదనంగా ఖర్చయింది. మొదటి పట్టు బియ్యం కొనేదానికి బదులు రెండవ పట్టు బియ్యంకొనడంవలన మరో రు 34,000 అదనంగా ఖర్చయింది.

"మద్రాసు కంపెనీకి ఇచ్చిన మార్జిన్‌తో కలుపుకునే, ఖర్చులకు బస్తా 1కి రెండు అణాలు అధికంగా చెల్లించింది. దానివలన, రెండు మూడు వేల రూపాయలు అదనమైంది. మొత్తం సుమారు లక్షకుపైగా అదనపు ఖర్చు అయింది" అన్న అభిప్రాయాన్ని కమిషన్ వ్యక్తంచేసింది.

ధరలను గురించి విచారించడంలో కేరళ ప్రభుత్వం చెల్లించిన ధరలను, అదేరకం బియ్యానికి ఆంధ్రదేశంలో చెల్లించే ధరతో కమిషన్ పోల్చలేదు. అలా పోల్చకుండా 'మరొకరయితే ఒక రూపాయికి తక్కువకు బియ్యం సంపాదించేవారే' అని, కమిషన్ ఊహించింది. అలా "ముందుగా [illegible] నిర్ణయించుకోవడంకన్నా, సరకు పంపించేనాటి ధరను నిర్ణయించుకోవడం మంచిదవుతుంది" అని కమిషన్ మరో సలహాకూడా యిచ్చింది.

1957 మేలో జరిగిన శాసనసభా సమావేశంలో, ఎంత ధరకైనాసరే బియ్యాన్ని కొని, చౌక డిపోలు నడిచేటట్లు చూడాలని కేరళ శాసనసభ డిమాండు చేసిన సంగతి ఇక్కడ చెప్పడం అవసరం. జూన్, జూలై నెలలు జరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం వద్దనుండి ఖచ్చితమైన వాగ్దానాలు రాలేదు. ప్రభుత్వం తీవ్ర పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చింది. తంజావూర్ జిల్లానుండి బియ్యం కేరళకు రాగూడదన్నారు. ఇక మిగిలినది ఆంధ్రదేశం ఒక్కటే. ఒక నియమిత కాలానికి, నిర్ణీతధరలకు బియ్యపు సరఫరాకు ప్రభుత్వం టెండర్లు పిలవడమనే సమస్యలేనేలేదు. ఎందువల్లనంటే, ఆహారధాన్యాల వ్యాపారం ఆనాడుచట్టా వ్యాపారంగా ఉంది. దానిపైన కేరళ ప్రభుత్వానికధికారం లేదు. నిర్ణీత ధరలకు బియ్యాన్ని సరఫరా చేయడానికి ఎవరూ ముందుకు రారు.

ఈ పరిస్థితుల్లో మద్రాసు కంపెనీతో కేరళ ప్రభుత్వం ఒడంబడిక కుదుర్చుకున్నది. ఒడంబడికలో ఉన్న ధర కూడా సరకు పంపే రోజున ఆంధ్రదేశంలోగల యఫ్. ఓ. ఆర్. ధరయే. దానిని గురించి కమిషనువారు ఇలా అన్నారు

"అట్టి మామూలుపరిస్థితుల్లో న్యాయమైనదే. నాణ్యాన్ని, ధరకొలతను తనిఖీ చేయడానికి నీతినియమాలు, అనుభవముగల ఇద్దరు ఉద్యోగులను ప్రభుత్వం నియమించింది."

కాని ఆరోక ప్రత్యేక పరిస్థితి [illegible] అప్పటి మార్కెట్టు ధరల [illegible] కొనాలని కమిషన్‌వారి అభిప్రాయం.

కేరళ వ్యాపారులు ఆంధ్రలో బియ్యం కొనరని ఊహించి పనిచేయడం ప్రభుత్వానికి సాధ్యపడదు. అందువలన ఆ పరిస్థితికి ప్రభుత్వానికేమీ బాధ్యత లేదు. ప్రభుత్వం వ్యాపారులవలె లాభాలకోసం ఆశిస్తూ కూర్చోలేదు. "కొంత నష్టం జరిగినాసరే, బియ్యం సరఫరా కావాలి" అన్నదే ప్రజల భావమూ, ప్రజల ప్రభుత్వ భావమూ కూడ. ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేసేందుకు మరేకంపెనీ ఏదీ ముందుకు రాలేదన్న విషయాన్నికూడా జ్ఞాపకముంచుకోవాలి.

మండలాల నిర్మాణం వలన, పంజాబ్ వంటి మిగులు రాష్ట్రాల్లో కూడా ధరలు పెరిగాయి. ఆంధ్రబియ్యానికి కేరళ ఒక్కటే మార్కెట్టు అయినా దక్షిణ మండల ఏర్పాటులో ధరల పెరుగుదలను నివారించలేకపోవడం జరిగింది.

పంచి బియ్యం సప్లయి చేయడం వలన కొనుగోలుదార్లు లాభంపొందారే తప్ప ఇంకెవరూ లాభం పొందలేదు.

"మద్రాసు కంపెనీకి 5 అణాలు మార్జిన్ చెల్లించడంగాని, ఉద్యోగుల నియామకంగాని అనవసరమేమీకాదు" అని కమిషనువారే అభిప్రాయపడ్డారు. అయినా వారు దీనివలన రు 8,500 నష్టం వచ్చిందని చెప్పారు.

### కమిషన్ సూచనలు నిరుపయోగం

అయితే ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నది. అందరివలెనే కేరళ ప్రభుత్వం కూడా, అలాంటి గడ్డు పరిస్థితుల్లో కుదుర్చుకునే ఒడంబడికలు, సాధ్యమైనంత తక్కువ నష్టం కలిగేటట్లుగా వుండాలని ఆశించింది. అందువల్లనే, నష్టాన్ని నివారించవచ్చునేమో విచారించమని కమిషనును ప్రభుత్వం అడిగింది. అయితే, యీ సమస్యపై కమిషను చేసిన నిర్ణయాలు ఏవిధంగాను ప్రభుత్వానికుపయోగపడవని [illegible] ప్రభుత్వం చింతిస్తున్నది.

'ప్రభుత్వ పాలనకు సంబంధించిన ప్రాథమిక సూత్రాన్ని' ఆధారంగా చేసుకుని కమిషను ఈ విషయంలో వ్యవహరించినట్లు కన్పిస్తోందని చెప్పడానికి ప్రభుత్వం విచారపడుతోంది.

'టెండర్ల పోటీ ద్వారా ప్రభుత్వం కొనుగోలు సాగించాలన్న ప్రాథమిక సూత్రాన్ని అవలంబించి వుండాల్సింది' అనేది కమిషనువారి అభిప్రాయం.

ఈ సూత్రాన్ని సాధారణ పరిస్థితుల్లో అయితే వర్తింప చేయవచ్చుగాని గతంలో ప్రభుత్వ ధాన్య వ్యాపారానికి ఆ సూత్రం సాధారణ సూత్రంగా గుర్తించనేలేదు. అందువలన కమిషనువారు ఆ సూత్రాన్ని దీనికి వర్తింపచేయడం అసంగతం. కొరత సమయంలో టోకు వర్తకుల కార్యకలాపాలే ప్రభుత్వంఆహారధాన్యాలవ్యాపారానికి దిగవలసిన ఆవశ్యకతను కల్పించాయి. అలాంటప్పుడు ప్రభుత్వమే గనుక ఈ ప్రాథమికసూత్రాన్ని వర్తింపచేస్తే ప్రభుత్వం ఆహార ధాన్యాల వ్యాపారం చేయటంలోగల ప్రధానోద్దేశ్యమే దెబ్బతినిపోతుంది. ఆ సూత్రాన్ని ఆచరణలో పెడితే టోకువ్యాపారులంతా ఒక మాటమీదవుండి, అధికధరలకొరకు ప్రభుత్వంతో బేరమాడుతారు. అపుడు ప్రభుత్వమూ, ప్రజలూ, టోకు వ్యాపారుల దయాదాక్షిణ్యాలపైన ఆధారపడవలసివస్తుంది.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్ణయం

ఇలా చెప్పడం వుత్త ఊహాగానమేమీకాదు. ఈవాస్తవాన్ని ఇప్పుడు భారత ప్రభుత్వం, ప్లానింగు కమీషను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులూ గుర్తించి ఈసమయంలో ప్రైవేటు వర్తకుల చేతుల్లో టోకు ఆహారధాన్యాల వ్యాపారాన్ని పెట్టరాదని, దాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, సంయుక్త నిర్ణయంచేశారు. ఈనిర్ణయం కేరళలో గత సంవత్సరమే జరిగింది. మరి కేంద్ర ప్రభుత్వం 1957 సెప్టెంబరులో ఆంధ్రలో బియ్యం ధరలను నిర్ణయిస్తూ ఉత్తర్వును జారీచేసింది. అందుకుగాను, కేంద్ర ప్రభుత్వం, వెంటనే చట్టం చేయవలసి వచ్చింది. అయినా, ఆ చర్యలు సరిపోలేదు. రాష్ట్ర ప్రభుత్వాలే, ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని చేయాలన్న సూత్రాన్ని 1958 లో కేంద్రం ఆమోదించింది.

న్యాసాల [illegible] నాయకుల

[illegible] ప్రజ [illegible] ప్రభుత్వ [illegible] [illegible]డానికి మార్గము య్యేది. అందుకనే ఆ పద్ధతిని ప్రభుత్వం అంగీకరించలేదు. 'కాలం' సమస్యనుకూడ ప్రభుత్వం అంగీకరించలేదు. నిజానికి 'కాలం' అనేది ప్రాముఖ్యమైనసంగతి ప్రజానీకపు బాధను ఏ నిముషానికా నిముషం తొలగించవలసివుంటుంది గదా!

ఈ పరిపాలనా ప్రాథమిక సూత్రాన్ని కేరళ ప్రభుత్వంగాని, కేరళకోసం ఆంధ్ర ప్రభుత్వం చేసుకున్న ఆహారవ్యాపార ఒడంబడికల్లో ఆంధ్ర ప్రభుత్వంగాని ఆచరణలో పెట్టలేదు. 1958 నవంబరులో, రెండు ప్రభుత్వాలకు ఒడంబడిక జరిగింది. దానిప్రకారం బస్తా 1కి 40 గాని, 41 రూపాయలకుగాని 5000 టన్నుల బియ్యం కేరళ ప్రభుత్వం కొనాలి. ఏ టెండరును పిలువకుండానే యీ ధర నిర్ణయించుకొన్నాం. రెండు ప్రభుత్వాలమధ్య జరిగిన ఒడంబడికలో కూడా యీ విషయమై ఒక స్పష్టమైన అవగాహన వున్నది. ఆంధ్ర మిల్లర్సు అసోషియేషనువారు నిర్ణయించిన ధరను కేరళ ప్రభుత్వం చెల్లించే పద్ధతిపైన, ఒకవేళ ఎవరైనా ఇంకాతక్కువ ధరకుబియ్యం సరఫరా చేస్తామన్నప్పుడు, కేరళ ప్రభుత్వం సదరు అసోసియేషనువారిని ఆధరకు సరఫరా చేయమని అడిగితే, వారందుకు అంగీకరించకపోతే కేరళ ప్రభుత్వం ఇంకెవరి [illegible] కొనవచ్చునని రెండు ప్రభుత్వాలూ చేసుకున్న ఒడంబడికలోవుంది. ఎక్కువ ధర అప్పుడే, నిర్ణయించుకోవడం, అందులో ప్రధాన ముఖ్యాంశం.

మరి ఇక్కడకూడా టెండర్ల సమస్య లేదే! మిల్లర్ల అసోసియేషను లో సభ్యులు కాని వారికి అసోసియేషను ధర [illegible] సూచించేందుకూ అవకాశమేలేదు కాని, ప్రభుత్వం గనుక, ఆంధ్ర ప్రభుత్వంతో అట్టి ఒడంబడిక చేసుకోకపోతే 1958 నవంబరు ఆ తర్వాత కేరళకు బియ్యం సరఫరా అయ్యేనే కాదు.

మరోవాస్తవం ఇక్కడచెప్పాలి. కొంతమంది కేరళ వ్యాపారుల [illegible] కాని ఈ తక్కువధరకు సప్లై చేస్తామని ఒక్కరుకూడా ముందుకురాలేదు. కేరళ ప్రభుత్వం ఆంధ్రామిల్లర్ల అసోషియేషనుతో ఒడంబడకను వచ్చిన తర్వాతకూడా మద్రాసు కంపెనీ [illegible] తక్కువ ధరలకుకూడ సరఫరాచేసింది. ఆకంపెనీ మూలంగా, ఈ మధ్య మాసాలలో కేరళ ప్రభుత్వానికి తక్కువ ధరకు బియ్యం వస్తున్నవి. అందువలన, మద్రాసు కంపెనీతో కేరళ ప్రభుత్వం చేసుకున్న ఒడంబడిక, కేరళ రాష్ట్రానికి లాభం చేకూర్చిందనే ప్రభుత్వం అభిప్రాయపడుతోంది.

### కమిషన్ పాతకాలపుధోరణి

కమిషనువారు మరో ముఖ్య విషయాన్ని ప్రస్తావించారు. 'మంత్రులుగాని, ఇతర అధికారులుగాని సమావేశాలు జరిపి, తొందరగా నిర్ణయాలు చేసే పద్ధతిని' కమిషనువారు వ్యతిరేకించారు. కాని అధికారులద్వారా జరిగే పద్ధతుల్లో రెడ్-టేపిజం వలన జరిగే ఆలస్యాన్ని గురించి వారాలోచించనే లేదు. వారిదృష్టి, నేటి భారతదేశంలో పరిపాలనాధోరణులకుసరిపడినదిగాలేదు. మన ప్రధాని, 'కాగితాలు ఒక గదినుండి మరొక గదికి తిరిగే పద్ధతి'కి బదులు 'సమావేశాల' పద్ధతిని గురించి చాలా కాలంగా ప్రచారం చేస్తున్నారు. పరిపాలనలో జరుగుతూన్న ఆలస్యంతోనూ, రెడ్-టేపిజంతోనూ ప్రజలు విసుగెత్తిపోయారు. ఇదేమోముఖ్యంగా లక్షోపలక్షల ప్రజానీకానికి సంబంధించిన సమస్య. ఇట్టి ఆలస్యాన్ని తొలగించడానికి ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలూ తీసుకొని, పనులు త్వరితంగా జరిగేట్టు చేయడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది.

కాబట్టి ఈ విషయంలో కమిషను వారి అభిప్రాయాన్ని అంగీకరించలేకపోతున్నందుకు ప్రభుత్వం విచారం వెలిబుచ్చుతున్నది.

1. ఈ రోజున ఆర్థిక విషయాల్లో ప్రభుత్వ జోక్యం మరింత అవసరమనీ,

[illegible] రోజువారీ పాలనలో ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తిగా మార్చవలసిన అవసరముందనీ ఈ ప్రభుత్వం భావిస్తోంది.

దురదృష్టవశాత్తు కమిషన్ అభిప్రాయాల ప్రకారం ఆర్థికవిషయాల్లో ప్రభుత్వం జోక్యంచేసుకోవాలన్న భావాన్ని, [illegible] పాలనా పద్ధతిని [illegible] వదలుకోవలసివస్తోంది. ఈ [illegible] పాత పద్ధతులపైనవే పరిపాలన సాగి, ప్రైవేటు రంగానికే ఆర్థిక విషయాలను పూర్తిగా వదలివేస్తే, సోషలిస్టు సమాజ నిర్మాణమన్న ధ్యేయాన్నే నిరాకరించవలసివస్తుం[ది].

---

## నేషనల్ పొగాకు కంపెనీ కార్మికుల సమ్మె పిలుపు

విజయవాడ, మార్చి 9

1956-1957-1958 సంవత్సరాల బోనసు, వివిధశాఖల్లోని కార్మికులకు పండుగ సెలవుల సమస్యపై ఆంధ్రప్రదేశ్ నేషనల్ టుబాకో కంపెనీకి చెందిన అన్ని శాఖల్లోని పొగాకు కార్మికులు సమ్మె చేయవలసిందిగా పిలుపు నివ్వడానికి ఆంధ్రప్రదేశ్ నేషనల్ టొబాకో కంపెనీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం నిర్ణయించింది. కార్యవర్గ సమావేశం ఈ నెల 8 వ తేదీన విజయవాడలో జరిగిన సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

సమావేశానికి అన్ని శాఖలకు చెందిన ప్రతినిధులు హాజరైనారు. శ్రీ సి. వెంకటస్వామిగారు, మరొక 15 మంది సభ్యులతోను సమ్మె కార్యాచరణ సమితిని ఎన్నుకున్నారు.

## గుంటూరు తాలూకా కమ్యూనిస్టు సమావేశం

గుంటూరు, మార్చి 8

గుంటూరుతాలూకా కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం ఇటీవల గుంటూరులో జరిగింది.

ఈ సమావేశంలో భూసంస్కరణల వారోత్సవంగురించి సమీక్ష చేశారు. "9 దళాలు 48 గ్రామాల్లో 98 మైళ్ళు తిరిగి ప్రచారం చేశాయి. ఈ దళాల్లో 900 మంది పాల్గొన్నారు. అందులో 400 మంది పార్టీ సభ్యులు పాల్గొన్నారు. 28 మంది తాలూకాసమితి సభ్యులు నాయకత్వం వహించి నడిపార"ని సమీక్షలో పేర్కొన్నారు.

మార్చి నెలంతా తాలూకాలోని 8 కేంద్రాలలో దళాలువేసి యింటింటికి తిరిగి పార్టీనిధి వసూలుచేసే వుద్యమాన్ని నడపాలని కార్యవర్గం ప్లాను తయారు చేసింది. ఆయా సెంటర్లకు బాధ్యుల్ని గూడ నిర్ణయించింది.

### పెదకాకాని

పెదకాకాని నూలు మిల్లు క్వార్టర్సులో సర్వసభ్య సమావేశం జరిగింది. తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పంగులూరి కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ వల్లూరి గంగాధరరావుగార్లు హాజరైనారు. ఈ సమావేశానికి 30 మంది వచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి విజ్ఞప్తి చేయగా ఈసమావేశంలోనే రు 50 లు వాగ్దానం చేశారు.

ఇంటింటికి తిరిగి వసూలు చేయడానికి క్వార్టర్సులో ముఖ్యులతో కమిటీని [illegible]ంచారు.

---

## లేఖలు

## తప్పుడుఅర్జీలు పెట్టించి ఎద్దుల అప్పులు కాజేస్తున్న కరణం

మహాశయా,

ఏలూరు తాలూకా గోగుంట గ్రామ పెద కరణం గ్రామ ఆయకట్టులోలేనివారి పేర్లమీదను, కొందరు గ్రామ రైతుల పేర్లమీదను వారికి తెలియకుండానే ఎదువుల అప్పులను కాజేయడం, ప్రభుత్వం రెమిషను ఇచ్చినా అది రైతులకు తెలియకుండా పూరా శిస్తు వసూలుచేసి మిగిలినది కాజేయడం జరుగుతున్నది. 1958 నవంబరులో తహశీల్దారు మా గ్రామం వచ్చి ఎదువుల అప్పులు చెల్లించవలసిందని డిమాండు చేయగా ఈ కుంభకోణం బయటకు వచ్చింది.

నాకు తెలిసినంతవరకు ఎదువుల అప్పులు అయిదువేల రూపాయలు కరణంగారి జేబులో పడినవి (1) గాడి పాపన్న (కొణికి) (2) అల్లు రామన్న (విజయవాడ) (3) నెక్కలపూడి స్వరాజ్యం (కుదరవల్లి) (4) నందిగం రాఘవమ్మ (బలేగోపవరం) (5) నందిగం రాఘవయ్య (బలేగోపవరం) (6) కావి కనకయ్య (7) అల్లు రామయ్య (8) పెద్ది రామయ్య (9) పెద్దిరామయ్య (తండ్రి వెంకయ్య) (10) అన్నే రాఘవయ్య అను వారలతో దరఖాస్తుఒకటికి రు 500 ల చొప్పున వ్యవసాయ శాఖ నుండి రుణం తీసుకోవటం జరిగింది. 6 నుండి పదివరకు ఆ పేర్లవారు ఎవరో ఎవరికీ తెలియదు.

గ్రామమునసబుకూడ తన పలుకుబడిలో వుంచుకొని ఆయనతో సెలవు పెట్టించి తానే [illegible] ఆఫీసరుగా వుండి పైచెప్పిన సృష్టింపు దరఖాస్తులను సర్టిఫై చేయడం, అవసరమైన జమీను వుత్తరములు కూడ తయారు చేసి అన్ని దరఖాస్తులసొమ్ము తానే తీసుకోవటం జరిగింది.

ఇట్లే మా గ్రామంలో గంగికోడు ఆయకట్టు 600 ఎకరాలు కలదు. 4 సంవత్సరాలుగా రెమిషన్ ఇవ్వబడుతున్నప్పటికి మునసబు ఈయన ఏకస్తుతై 1367 వ ఫసలీకి ఈ కరణంగారే [illegible] ఆఫీసరుగావుండి పూరా శిస్తువసూలుచేసి ప్రభుత్వానికి కట్టగా మిగిలినది తాను కాజేసినట్లు తెలియవచ్చింది.

1367 వ ఫసలీకి మా గ్రామరైతులందరూ శిస్తు పూరాగా చెల్లించారు. ఆ విధంగా రసీదులకూడా అందరికడ్డ వున్నవి. అయినప్పటికీ రు 2,200 లు మా గ్రామస్తులపేర శిస్తుబకాయివుంది.

ఈ విధంగా యిచ్చినసొమ్ము కా[illegible] కరణంగారే ప్రస్తుతం [illegible] చేతిలో [illegible]. అందుచేత రైతాంగమంతా ఈసంవత్సరము గ్రామాధికారులద్వారా శిస్తు చెల్లించడానికి భీతిల్లుతున్నారు. శిస్తులను ట్రెజరీలో కట్టాలని భావిస్తున్నారు.

గ్రామ కరణమును వెంటనే సస్పెండుచేసి పై విషయాలను ఎంక్వయిరీ చేయవలసినదిగా జిల్లా కలెక్టరుకు గ్రామ రైతులం నోటీసును యిచ్చుకున్నాం.

జిల్లాకలెక్టరు స్వయంగా ఎంక్వయిరీ చేస్తేతప్ప, కరణంగారి మోసం బయటకు రాదు.

ఇట్లు,
కనికంటి వెంకట్రామయ్య, గోగుంట.

### పార్లమెంటు నిర్ణయాలనే బలపర్చలేని మంత్రులు !

మహాశయా,

'విశాలాంధ్ర' పత్రికపై ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు అక్కసు వెళ్ళగ్రక్కారు. ఆయన 'విశాలాంధ్ర' పార్టీ ప్రచార పత్రిక అని అంటే, బ్రహ్మానందరెడ్డిగారు 'అది అసలు పత్రికే' కాదన్నారు. బడ్జెట్ పై చర్చల్లో అన్ని వైపుల నుంచి విమర్శలతో ఆలోచనలు స్తిమితం తప్పుతున్నట్లున్నాయి.

పార్లమెంటు చేసిన నిర్ణయాలను అదేపనిగా దుయ్యబట్టుతున్న పత్రికలంటే ముఖ్యమంత్రికి ఎంకా మోజు ఎందుకో తెలియదు. సోషలిజం, స్టేటు ట్రేడింగు, భూసంస్కరణలు, ప్రభుత్వ పరిశ్రమలు — వీటన్నిటికీ పార్లమెంటు, కాంగ్రెసు పార్టీ కట్టుబడివున్నాయి. మన రాష్ట్రంలో ఏపత్రికైనా ఈ పార్లమెంటు నిర్ణయాలను నిర్నిబంధంగా బలపరుస్తుందంటే అది ఒక్క 'విశాలాంధ్ర' పత్రికమాత్రమే. మరి, సంజీవరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలు చూస్తే, అసలు వారికి పార్లమెంటు తీర్మానాలమీద, కాంగ్రెసు విధానాల మీద చూపించే విశ్వాసం అనుమానాస్పదంగావుంది.

పై లక్ష్యాలపై అదేపనిగా సంపాదకీయాలద్వారా, వ్యాసాలద్వారా దాడి సాగిస్తున్న, నెహ్రూను దుమ్మెత్తి పోస్తున్న 'హిందూస్థాన్ టైమ్సు' పత్రిక సంపాదకునికి రాజభవన్ లో ఆతిథ్యం, సంజీవరెడ్డిగారి ఇంట్లో విందులు, [illegible]గారితోపాటు నాగార్జున సాగర్ విహారం [illegible] నాగపూరు తీర్మానాలకు అనుకూలంగా మాట్లాడేవారి [illegible], వ్యతిరేకించే వారి పత్రికల్లో ప్రధాన స్థానం లభించటం, వారి ఉపన్యాసాలకే పతాక శీర్షిక లివ్వటం గురించి రెండుదినాలక్రితమే హైదరాబాదులో అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ విమర్శించారు. అట్టి వంటి పత్రికాధిపతులంటే శ్రీ వారికి మోజు కలగటం అబ్బురం కలిగించక మానదు.

టి. ఎస్. నారాయణ,
హిమాయత్ నగర్, హైదరాబాద్.

### వాల్తేరు స్టేషన్‌లో క్రాసింగ్ అవకాశాలు

మహాశయా,

మన సదరన్ రైల్వే వారికి వాల్తేరు స్టేషన్ వలన చాల రాబడి కల్గుచున్నది. కాని వారు ఏకప్లాటుఫారమును రెండిటి క్రింద విభజించారు. దీనివలనవాల్తేరులో ఒకేసారి రెండుబళ్ళు ఆగుటకు అనగా క్రాసింగుకు అవకాశములులేవు. మొన్న నేను 9 వ తేదీన కలకత్తా వెళ్ళేమెయిల్ లో ప్రయాణముచేసితిని. ఆరోజు హైదరాబాదు పోవలసిన జనతా ఆలస్యమైంది. కాని మెయిల్ సకాలమునకు వచ్చినది. స్టేషను లో ఆ సమయమున జనతా వుంది. కావున మెయిల్‌ను మధ్యాహ్నం నాలుగునుంచి 5 గం. 15 ని. వరకూ డిస్టెన్సు సిగ్నల్ వద్దనే నిలిపివేశారు. ఇలా జరగడం అనేకసార్లు. మన జగజీవన్ గారు రైళ్ళు లేటు కారాదనుచున్నారు. కాని వారు యిటువంటి స్వల్పవిషయములు గుర్తించలేకున్నారు. అదేరోజున మెయిల్‌నుఏ క్రాసింగూలేని గుల్లిపాడులోనిలిపారు. దీనికారణము తెలియ కావున యికమీద ఏ కారణము లేనిదే యిటువంటి పొరపాట్లు లేకుండేగనూ, వాల్తేరులో వెంటనే మరియొక ప్లాటును నిర్మించి రైళ్ళను సకాలములో నడిపి ప్రభుత్వము ప్రయాణీకుల కష్టసుఖములను గమనించవలయునని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక పాఠకుడు,
విజయనగరం.

### కుష్ఠ రోగులకు ఉద్యోగుల 'బాధ'

మహాశయా,

మా [illegible] ప్రతి సోమవారం కుష్టు రోగులకు మందు ఇచ్చుటకు రామచంద్రపురంలోని గవర్నమెంటు కుష్టురోగుల హాస్పిటల్ వారు జీపుమీదవచ్చి మందులిచ్చెడివారు. డాక్టరుకూడా వచ్చి రోగులను పరీక్షించి మందులిచ్చెడివారు. కాని సుమారు ఆరునెలలనుండి డాక్టరు ఒక్కసారికూడా రాలేదు. హెల్తు ఇన్‌స్పెక్టర్లు, కాంపౌండర్లు, సోషల్ వర్కరు వచ్చుచున్నారు. వారిలో సోషల్ వర్కరు తప్ప మిగతా వారు మందులిచ్చునప్పుడు రోగులను అసహ్యించుకొనుచు తిట్టుచున్నారు. హెల్తు ఇన్‌స్పెక్టర్లు రోగులను డబ్బు ఇమ్మని బాధపెట్టుచున్నారు.

[illegible] అప్పారావు,
పంచాయితీబోర్డుసభ్యుడు,
బొబ్రంపాలెం.

## బీహార్ జిల్లాలలో శాంతి, భద్రతలకు ప్రమాదం

పాట్నా, మార్చి 15

బీహార్ జిల్లాలలో నేడు శాంతి, భద్రతల సమస్య తీవ్రరూపందాల్చింది. రాష్ట్రమంతటా ఖూనీలు, దోపిడీలు, దొంగతనాలు ముమ్మరంగా సాగుతుండడం వల్లనే రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా పోతున్నాయి. ప్రజలంతా ఆందోళన చెందుతున్నారు. గత రెండువారాల లోనే ఏడు ఖూనీలు, అనేక దారిదోపిడీలు సంభవించాయి.

పాట్నా, షాహాబాద్, మాంఘీర్, పూర్నియా, సహర్సా ప్రాంతాల్లో ఈ ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలు తమ ప్రాణాన్ని అరచేతుల్లో పెట్టుకుని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈపరిస్థితిని ఎదుర్కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందనే చెప్పాలి.

మాంఘీర్ గ్రామంలో ఒక యువక విద్యార్థిని దారిదోపిడీగాండ్రు చంపివేశారు. మరో దోపిడీలో 22 వేల రూపాయల డబ్బు దోచివేశారు.

సహర్సా జిల్లాలోకూడా ఎక్కువ దోపిడీలు జరిగాయి. ఒక సందర్భంలో ఒక యింటి యజమానిని చాల ఘోరంగా చిత్రవధ చేశారు. ఆ తర్వాత ఆయన ఆస్పత్రిలో చనిపోయారు.

(ప. ప. ఏ.)

# పోలపూన్ మైకా కార్మికుని మరణం

నెల్లూరు, మార్చి 12

నెల్లూరుజిల్లా పొల. గని మైకా గనిలో దాసరి వెంక[illegible]సుబ్బయ్య సుమారు 6 సంవత్సర[illegible] జంపరు కూలీగాను, [illegible] పనిచేస్తూ [illegible] అపరాభిమానాలు [illegible] సంవత్సరం క్రిందట [illegible] జబ్బుతో మంచమెక్కాడు. గని యజమాన్యమైన తిక్కవరపు రామిరెడ్డిగారిని సదరు జబ్బును బాగుచేయించమని ప్రాధేయపడినప్పటికీ ఎలాంటి జోక్యం కలిగించుకోనలేదు. మార్చినెల 9వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు చాగణం గ్రామంలో వెంకటసుబ్బయ్య మరణించాడు.

4 మాసాలక్రిందట లేబరు కమీషనరు గారికి యజమానివద్ద నష్టపరిహారం యిప్పించమని దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. దరఖాస్తు విచారణ జరగకముందే కార్మికుడు చనిపోయాడు. ఇలాంటి కేసులు లేబరు కమీషనరుగారి కోర్టులో సుమారు 30 వరకు విచారణ జరగకుండా మూలబడియున్నవి.

ఇలాంటి ప్రమాదకరమైన కేసులు త్వరత్వరగా విచారించి జబ్బుతో బాధపడే కార్మికులకు నష్టపరిహారం యిప్పించాలని మైకా గని కార్మికులు కోరుతున్నారు. (వి.వి)

# కాకినాడ సర్కిల్ చేనేతసంఘ సమావేశం

పెద్దాపురం, మార్చి 10

ఈ నెల 8వ తేదీ సాయంత్రం గం. 4 లకు శ్రీ లక్ష్మీ గణపతి సిల్కు చేనేత సహకారసంఘ కార్యాలయంలో కాకినాడ సర్కిల్ చేనేత సహకారసంఘాల యూనియన్ సమావేశం శ్రీ అల్లక చినవీరభద్రంగారి అధ్యక్షతను జరుపబడినది. సమావేశానికి అన్ని ప్రాంతములందలి సంఘాధ్యక్షులు వచ్చారు.

సహకార సంఘములలో విపరీతముగ నిల్వయున్న బట్టల విడుదలకుగాను సెప్టెంబరునుండి ప్రస్తుతము చేనేత బట్టలపై యిస్తున్న రిబేటు 6 న.పై. నుండి 12. న.పై. లకు పెంచవలసినదనిన్నీ, కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులలో చేనేత సహకార సంఘములకు బ్యాంకు కార్యవర్గంలో ఒక ప్రతినిధికి స్థానము రిజర్వుచేసినందుకు ప్రభుత్వమును అభినందించుచు కాకినాడ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో యింతవరకు అట్టిఏర్పాటు జరుగనందుకు నిరసన తెలియజేస్తూ, రాబోవు ఎన్నికలలో చేనేత ప్రతినిధికి కార్యవర్గములో స్థానము యిప్పించే యేర్పాటు చేయించవలసిందని ఆంధ్ర ప్రదేశ్ కో ఆపరేటివ్ రిజిస్ట్రారు గారిని కోరుతూ తీర్మానాలు చేశారు.

సిల్కు చేనేత సహకార సంఘములకు 2 సంవత్సరములకు నిర్వహణ ఖర్చులు సబ్సిడీగా యిస్తామని యింతవరకు యిచ్చియుండలేదు. కాబట్టి సిల్కు సహకార సంఘములకు నిర్వహణ ఖర్చులు వెంటనే యిప్పించవలసినదని కోరారు.

పోలవరం తాలూకా సింగనపల్లి బ్రాంచి ఐ. యల్. టి. డి. కంపెనీ వర్కర్సు యూనియన్ అధ్యక్షులుగా శ్రీ జిల్లెళ్లపల్లి వెంకట్రాజు, కార్యదర్శిగా శ్రీ అక్కిస ఏడుకొండలు ఎన్నికైనారు.

# రేడియో

మంగళవారం, మార్చి 17

## విజయవాడ

ఉదయం 6-30 శుభోదయం; 6-35 వాద్యసంగీతం, 6-40 భక్తిరంజని; 7-0 తె. వా, 7-15 నూతల సత్యనారాయణ; 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం. 12-30 బెహతా రాజారావు. వీణ, 1-0 కార్మికులకు (హైద్రాబాద్ ఎ నుండి రిలే), 1-30 శాస్త్రీయసంగీతం; 1-50 తె. వా, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యసందని, 7-45 కూచిపూడి యక్షగానాలనుండి పాటలు, 8-0 బెహతా రాజారావు వీణ, 8-30 లలితసంగీతం, 9-15 పదాలు; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము, 10-0 నూతల సత్యనారాయణ, 10-30 సమాప్తి.

## హైద్రాబాద్-బి

ఉదయం: 6-30 సుప్రభాత్, మధ్యాహ్నం, 12-30 కుక్సాన్ హూసేన్, 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, సాయంత్రం. 6-0 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా 7-10 గ్రామస్థులకు, 7-30 స్వయంకృషి (విజయవాడ నుండి రిలే); 7-45 వీణ నిలయ విద్వాంసుడు; 8-0 శ్రోతలు కోరిన పాటలు; 9-15 మాయవరం ఎస్. రాజం, 9-30 నాటిక (ఉర్దూ); 10-30 సమాప్తి.

# నాగపూర్ తీర్మానాలు: కాంగ్రెసు నాయకులచేతలు

## కందుకూరు సభలో శ్రీ నల్లమల ప్రసాద్ విమర్శ

వేంసూరు, మార్చి 8

భూ సంస్కరణల వారోత్సవ సందర్భంలో ఖమ్మంజిల్లా మధిర తాలూకా కందుకూరు గ్రామంలో క్రితం నెల 25వ తేదీన 100 మందితో వూరేగింపు 2 వేల మందితో బహిరంగసభ జరిగింది. వూరేగింపులో బూటకపు భూ సంస్కరణలను యెదిరించాలనీ, నిజమైన భూ సంస్కరణలను అమలు జరుపాలనీ, బంజర్లను పేదలకు వుచితంగా పంచాలనీ నినాదాలిస్తూ బ్యాండు మేళంతో వూరేగింపు జరిగింది.

బహిరంగసభకు శ్రీ చిలుకూరి గురువారెడ్డిగారు అధ్యక్షతవహించారు. శ్రీ నల్లమల ప్రసాదరావుగారు మాట్లాడుతూ మొదటనుండికమ్యూనిస్టు పార్టీ భూసంస్కరణలు సక్రమంగా అమలుజరగనిదే దేశంయొక్క ఆహారసమస్య పరిష్కారం కాదని, ఆహారసమస్య పరిష్కారమై వ్యవసాయాభివృద్ధి చెందనిదే పారిశ్రామికంగా అభివృద్ధిచెందలేమనీ అందువల్ల స్వాతంత్రం పొందిన మనం తక్షణ సమస్యగా భూసంస్కరణలు అమలుపర్చాలని కోరుతూ వచ్చాం. కాని అప్పుడు కాంగ్రెసువారు భూసంస్కరణల నినాదాన్ని అపహాస్యం చేస్తూ వచ్చారు. కాని నేడు ప్రపంచ పరిస్థితిని, ప్రజల చైతన్యాన్ని గమనించి తమకు ఇష్టంలేకపోయినా భూసంస్కరణలు తెస్తామని ప్రకటిస్తూవస్తున్నారు. ఈ నినాదాన్ని మొన్న నాగపూరులోజరిగిన కాంగ్రెస్ మహాసభలో ఒక నిర్దిష్టమైన తీర్మాన రూపంకూడా యిచ్చారు. కాని వీరు యెలాంటి భూసంస్కరణలు తెస్తారో యెలా అమలుపరుస్తారో మన జిల్లాలోని ప్రజలకు బాగా తెలుసు. లోగడ బూర్గులప్రభుత్వంలో తెచ్చిన భూసంస్కరణలు మేరకైనా అమలుజరుపమని కోరాం. కాని ఏమి జరిగింది? సగానికి సగంమంది కౌలుదార్లు బేదఖల్ చేయబడ్డారు. కౌలుదార్లకు పట్టాదార్లుగా ధృవపత్రి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాయిచ్చిం. కాంగ్రెసునాయకుడుగా చెలామణి అయ్యే భూస్వామి కౌలుదారును భూమినుండి బేదఖల్ చేస్తున్నాడు. మరొక కాంగ్రెసు నాయకుడు వచ్చి కౌలుదారును బుజ్జగించి కోర్టుకు వెళ్ళితే భూమి వస్తుందని, నష్టపరిహారంగా నిర్ణయించిన ధనం ప్రభుత్వానికి కట్టమనీ చెపుతాడు. కౌలుదారు తనకేమైనా స్వంతంగా కుంటా, సెంటూ వుంటే తాకట్టు పెట్టి డబ్బుమాత్రం కడతాడు. ముందు యేమవుతుందో తెలియదు. నిజ[illegible] కాంగ్రెసు ప్రభువులకు నిజమైన భూసంస్కరణలు తెచ్చే వుద్దేశ్యం వుంటే యీ తతంగమంతా యెందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంలో ఆయన కేరళ ప్రభుత్వ ప్రజాహిత కార్యాల్ని కొనియాడారు. యిక్కడ కాంగ్రెసు ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా సేవలు సాగుచేస్తున్న బంజరుభూములపైన తవాన్లువేయటం, బేదఖల్ చేస్తూండటం యింకా జరుగుతూవుంది. ఇదంతా చూస్తే కాంగ్రెసు వారు భూసంస్కరణల్ని యెంత సహృదయంతో తెస్తామని చెపుతున్నారో గ్రహించండి. ఒకవైపు నాగపూర్‌లో భూసంస్కరణలు అమలు చేయాలని తీర్మానంచేస్తే రాష్ట్రాలలో బాధ్యతగల మంత్రులే భూసంస్కరణలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. ఈ విధమైన భూస్వాములు, భూస్వాముల యేజంట్లు అధికారంలో వున్నంతకాలం భూసమస్య యెప్పుడూ ఒక సమస్యగానే వుంటుంది. గాన మన మందరమూ యీ ప్రభుత్వంపై తీవ్రమైన వత్తిడి చేసి సాధ్యమైనంతవరకు భూసంస్కరణలు సాధించాలని ఉద్బోధించారు.

తరువాత శ్రీ కట్టకొండ నాగేశ్వరరావుగారు టి. జయసూరిగారు మాట్లాడారు. తర్వాత 'మీరాదళం'వారు పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పారు.

### భీమవరంలో బహిరంగసభ

ఈ నెల 28వ తేదీన వేంసూరు శివారు భీమవరం గ్రామంలో మన్నా వేంకయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

జిల్లాసమితిసభ్యులు శ్రీ మోరంపూడి రంగారావుగారు, జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కట్టకొండ నాగేశ్వరరావుగార్లు భూసంస్కరణల ప్రాముఖ్యతనుగూర్చి మాట్లాడారు.

# అందరూ ప్రజాహిత కార్యాలలో కలసిరండి

## వెంకటాయపాలెంలో కమ్యూనిస్టుసభ విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, మార్చి 9

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితిసమావేశ సందర్భంలో ఖమ్మం తాలూకా వెంకటాయపాలెం గ్రామంలో ఈనెల 8వ తేదీనాడు బహిరంగసభ జరిగింది. సభకు ముందు ఎర్రజండాలతో గ్రామమంతా గొప్ప ఊరేగింపు జరిగింది. సనికర గ్రామ కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ వెంపటి కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

తరువాత కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నల్లమల ప్రసాదరావుగారు నూరు సంవత్సరాల ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని వివరిస్తూ గత 30-40సంవత్సరాలనుంచి మనదేశంలో కమ్యూనిస్టుపార్టీ అనేక ఉద్యమాలను గూర్చి సమీక్షించారు. కమ్యూనిస్టు పార్టీ ఆనాడు సోషలిజం కావాలని, భూసంస్కరణలు అమలుజరపాలని చెపితే దాన్ని అవహేళన చేసినవారే యీనాడు సోషలిజం కావాలని, భూసంస్కరణలు అమలు జరుపుతామని, సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెడతామని చెపుతున్నారు. ఆనాడు కమ్యూనిస్టుపార్టీ చెప్పినవన్నీ, యీనాడు కాంగ్రెసు అమలుజర్పుతామని చెప్పక తప్పటంలేదన్నారు. సహకార వ్యవసాయం అమలు జర్పించేందుకు యింటింటికీ తిరిగి ప్రచారంచేస్తానని శ్రీ నెహ్రూగారు చెబుతున్నారు. కాని రాష్ట్ర కాంగ్రెసు మంత్రులుగాని, నాయకులుగాని యీ విషయాన్ని అంతగా పట్టించుకోవడంలేదని విమర్శించారు.

తరువాత జిల్లా కమ్యూనిస్టు నాయకులు మంచికంటి రాంకిషన్‌రావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ కార్మిక కార్యదర్శి శ్రీ ఎం. రజబ్ అలీగారలు ప్రభుత్వ విధానాన్ని గూర్చి వివరించారు

ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గడల సీతారామయ్యగారు మాట్లాడుతూ యీ ప్రాంతంలోనూ, ముఖ్యంగా యీ గ్రామంలోనూ కమ్యూనిస్టుపార్టీని అణచివేస్తామన్న పెత్తందార్ల చర్యలను ఖండించారు. ఈనాటికైనా పెత్తందార్లు తమ కుటిల సన్నాహాలను మానుకొని ప్రజాహిత కార్యకలాపాలలో కలసిరమ్మని ఉద్బోధించారు.

తరువాత గ్రామపార్టీ శాఖ సభ్యులు శ్రీ కొర్లపాటి కృష్ణమూర్తిగారు మాట్లాడారు.

మధిర తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కట్టకొండ నాగేశ్వరరావుగారు ప్రభుత్వ దమన విధానాన్ని విపులంగా వివరించారు.

సభానంతరం ఖమ్మం వనం కృష్ణయ్య దళంవారిచే బుర్రకథ చెప్పబడింది.

# వరంగల్ తాలూకాలో కమ్యూనిస్టు సభలు

హనుమకొండ, [illegible]

వరంగల్ తాలూకా పెర్కేడు గ్రామంలో ఈ నెల 3వ తేదీన కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. సభలో, శ్రీ పెండ్యాల రాఘవరావుగారు ఉపన్యసించారు.

మార్చి 4వ తేదీన టేకల్లు గ్రామంలోజరిగిన సభలో శ్రీ మోహన్ రావుగారు, 5వ తేదీన రాయపర్తిలో జరిగిన సభలో శ్రీ రాఘవరావుగారలు ప్రసంగించారు.

6వ తేదీన పెదనెక్కొండ గ్రామంలోకూడా బహిరంగసభ జరిగింది. ఈ సభలన్నింటిలోను నాయకులు జాతీయ,అంతర్జాతీయవిషయాల్ని గూర్చి, కేరళ ప్రభుత్వ విధానాలు, భూసంస్కరణల విషయంలో ఆంధ్ర ప్రభుత్వ దివాలాకోరు విధానాల్ని గూర్చి నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలపైనా వివరంగా మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ గార్ల దళంవారు వైజ్ఞానిక ప్రదర్శనాలు యిచ్చారు.

# ఇందుకూరుపేటలో పార్టీనిధి వసూళ్లు

నెల్లూరు, మార్చి 12

నెల్లూరు తాలూకా ఇందుకూరుపేటలో 6వ తేదీనుండి దళాలు ఇంటింటికీ తిరిగి పార్టీ నిధి వసూళ్ళు ప్రారంభించారు. 150 మంది నుండి మొత్తం రు. 480 ల వరకు వాగ్దానాలు వచ్చాయి. ఈ మొత్తంలో యింతవరకు 208 రూపాయలు వసూలైనాయి.

# కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి కానుకలు

చల్లపల్లి, మార్చి 14

శ్రీ కోనేరు వెంకటసుబ్బయ్య, రజనీదేవి గార్ల వివాహ సందర్భంలో దివి తాలూకా కమ్యూనిస్టుపార్టీ నిధికి రు. 10/-లు విరాళ మిచ్చారు.

శ్రీ పాతూరి కోటేశ్వరరావు, విమలగార్ల వివాహ సందర్భంలో రు. 5/-లు ఇచ్చారు.

[illegible] గ్రామ పార్టీ సభ్యులు సానుభూతిపరులు రు. 30/-లు [illegible] ఇచ్చారు.

భారత డకోటా విమానం కూలగా అందులోని అయిదుగురు వ్యక్తులు చనిపోయినట్లు వార్త.

# కోటపర్తి గ్రామ భూములపై అక్రమ పన్నుల వసూలు

## శాసన సభ్యుని ప్రకటన

హైద్రాబాద్, మార్చి 13

కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డిగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు

నల్లగొండజిల్లాలోని రామన్నపేట తాలూకాకు చెందిన కోటపర్తి గ్రామ ప్రజలు 271 ఎకరాల మాదుకుంట్ల భూమిని చిక్కేరు కాల్వక్రింద సాగు చేస్తున్నారు.

వారే స్వయంగా ఈకాలువ త్రవ్వకొని యిప్పటికి 50 సంవత్సరాలుగా ఈ భూముల్ని సాగు చేస్తున్నారు. అప్పటినుండి కాల్వను తమ స్వంత ఖర్చుతోను, కాయకష్టంతోను బాగు చేసుకుంటూ వస్తున్నారు. కాని చెర్వు క్రింద వున్నట్లు చెప్పి ప్రభుత్వంవారు గ్రామ ప్రజలవద్దనుండి ఎక్కువ పన్ను లువసూలు చేస్తున్నారు. వాస్తవానికి ఈ భూములు చెర్వుక్రింద సాగవ్వడమే లేదు. ఈ భూములు యింతవరకూ చెర్వులక్రింద సాగైన పాపానపోలేదు. అయినప్పటికీ పేదరైతులు ఎక్కువ పన్నులు చెల్లించాల్సి వస్తోంది. ఈ విషయం ప్రభుత్వదృష్టికి తీసుకురాబడింది. దీనిపై విచారణ జరుపుతామనికూడా ప్రభుత్వం చెప్పింది. తుదకు ఈ విచారణ జరిపిన జిల్లా డిప్యూటీ కలెక్టరుగారు, భూముల్ని సాగు చేస్తున్నవారు చెరువునీటిని వినియోగించడంలేదని, అయినా చెర్వు సాగు రేటు ప్రకారమే రైతులవద్ద అనవసరంగా పన్ను వసూలుచేయడం జరుగుతున్నదని చెప్పారు.

1958 సంవత్సరం రెండవ పంట సమయంలో ప్రభుత్వంవారు ఎకరానికి రు. 2.50 న. పై. చొప్పున మామూలు రేట్లనే వసూలు చేశారు. కాని ఈ సంవత్సరం 'అబీ' పంటకు తెలంగాణాలో వున్న చెర్వు సాగు రేటునే అధికారులు వసూలు చేశారు. వైభూమి అంతా చెర్వు క్రిందనే సాగవుతున్నట్లు 'సెత్వార్'లో రికార్డయి వుంది. ఈసారు చూపి అధికారులు వాస్తవం తెలిసివుండి కూడా, తెలంగాణాలోని చెర్వు సాగు రేటునే వసూలుచేస్తున్నారు. ప్రస్తుతం విధిస్తున్న పన్నులు చాలఅన్యాయమని నేను భావిస్తున్నాను.

అందుచేత వచ్చే రెండవ పంటపైన పాత కాల్వక్రింద సాగయ్యే భూములకు విధించే రేటును మాత్రమే వసూలుచేసేటట్లు, నీటివసతులను కనిపెట్టి దానికి [illegible] కలెక్టరు ద్వారా ఎ. [illegible] డబ్బు[illegible] అధికారులచే ఒక విచారణ [illegible]

# పొగాకుపైరుపై శిస్తు వసూలు వాయిదావెయ్యాలి

## శ్రీ కొల్లా వెంకయ్యగారి ప్రకటన

బాపట్ల, మార్చి 13

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గ సభ్యులు కొల్లా వెంకయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

వర్జీనియా పొగాకు పండించేరైతుల పరిస్థితి యీ సంవత్సరం చాలా దైన్యంగా వుంది. గుంటూరు జిల్లా పొగాకు ప్రాంతంలో 20 గ్రామాలు వినహాఅన్ని గ్రామాలలో వేలకొలది రైతులు నష్టాలకు గురైనారు. ఈమధ్య పడ్డ వర్షాల ఫలితంగా పురుగుపడి, తోటలు విపరీతంగా పెరిగినా రంగు రాక, మాడిపోవటంవల్ల పొగాకు రైతులు పెద్ద దెబ్బతిన్నారు. నూరింట 95 మందికి పేరిన్ ఖర్చులు రావటం లేదు, కొన్నిచోట్ల తోటలు పీకివేస్తున్నారు. పైగా ఐ. యల్. టి. డి. మొదలగుకంపెనీలలో గ్రేడు సరకును మధ్యమ గ్రేడ్ల సరుకును కొనటం లేదు. ఇట్టి పరిస్థితులలో గ్రామాధికారులు పన్నులు, శిస్తులు కట్టమని రైతాంగాన్ని ఇబ్బందిపెడుతున్నారు. గత సంవత్సరము పొగాకు పైరుపై పన్నును వసూలు చేయనిచోట యీ సంవత్సరం అదికూడా కలిపి చెల్లించమని బాధిస్తున్నారు. ఇది పొగాకు రైతులకు దుర్భరంగా తయారైంది.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే కలుగజేసుకోనవలసిన అవసరముంది. వర్జీనియా పొగాకు, పైరుపై పన్నును యీ సంవత్సరానికి రద్దుచేస్తూ, శిస్తు వసూలు వాయిదావేస్తూ వెంటనే ప్రభుత్వం ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తక్కువ గ్రేడ పొగాకు [illegible] యిచ్చినట్లు చేయుటంకూడా [illegible] ప్రభుత్వం [illegible] పొగాకురైతులను ఆదుకోవాలని, ఇందుకు కార్యకర్తలు కృషిచేయాలని [illegible] చేస్తున్నాను.

# రాష్ట్రంలో యువజన సంఘాల నిర్మాణం

గుంటూరు, మార్చి 5

గుంటూరు తాలూకా యువజన మహాసభ ఏప్రిల్ 25, 26 తేదీలలో వడ్లమాను గ్రామంలో జరపాలని, మహాసభ సందర్భంలో వైజ్ఞానిక పోటీలు జరపాలని తాలూకా యువజనసంఘ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం ఫిబ్రవరి 25వ తేదీన గుంటూరులో శ్రీ బి. మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది.

సభ్యత్వం ఇప్పటికి దాదాపు 1000 వరకు చేర్పించారు. మిగతా 2000 సభ్యత్వం మహాసభనాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.

మహాసభకు 1000 రూపాయలు వసూలు చేయగలమని వడ్లమాను గ్రామ యువజనసంఘంవారు వాగ్దానంచేశారు. తాలూకాలో ఇతర ప్రాంతాలనుండి 400 రూపాయలు వసూలుచేయాలని కమిటీసభ్యులు నిర్ణయించుకొన్నారు.

"యువ సమాచార్" బులిటెన్లు ఈ సమావేశంలో 100 కాపీలు తీసుకొన్నారు.

### వడ్లమూను

వడ్లమూను గ్రామంలో ఈనెల 1వ తేదీన ప్రాంతీయ యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 25 మంది హాజరైనారు. పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ బెల్లంకొండ వెంకట్రామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ కొమ్మినేని అప్పారావుగారు సభను ప్రారంభించారు.

శ్రీ తాడిపనేని రాఘవయ్యగారు ఉపన్యసిస్తూ, రాజకీయ విభేదాలను విస్మరించి యువకులంతా సమైక్యం కావాలని, జాతీయ విస్తరణ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సహాయం రైతులకు సక్రమంగా అందేటట్లు యువకులు కృషిచేయాలని, శ్రమదానం, గ్రంథాలయ స్థాపన మొదలగు పనులలో యువకులు ముందుకు రావాలని ఉద్బోధించారు.

తరువాత 15 మంది సభ్యులతో కూడిన ఆహ్వానసంఘాన్ని ఎన్నుకొన్నారు. తాలూకా మహాసభకు కావలసిన సన్నాహాలను వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు.

### పెసర్లంక

రేపల్లె తాలూకా పెసర్లంక గ్రామ యువజన కార్యకర్తల సమావేశం శ్రీ దేవభక్తుని కోటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది.

ఈ క్రిందివారితో కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ దోరుగడ్డ సుబ్బా[illegible] [illegible]క్షుడు, శ్రీ సత్యం [illegible] సుబ్బారావు వర్లో ముగ్గురు సభ్యులు.

### పల్లెకోన

రేపల్లె తాలూకా పల్లెకోన గ్రామ యువజన సమావేశం శ్రీ వాసిరెడ్డి భావనారాయణగారి అధ్యక్షతను జరిగింది.

ఈ క్రింది వారితో ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీ వాసిరెడ్డి భావనారాయణ (అధ్యక్షులు), శ్రీ కట్టుపల్లి యోహాన్ (ఉపాధ్యక్షులు), శ్రీ ఘనుమూరి వెంకటరత్నం (కార్యదర్శి), శ్రీ కంఠంనేని రామచంద్రరావు (సహాయ కార్యదర్శి), మరో ముగ్గురు సభ్యులు.

### చిలువూరు

తెనాలితాలూకా చిలువూరుగ్రామ యువజన సంఘం తరఫున మాసపత్రికను వెలువరించారు.

పత్రికలో మంచి వ్యాసాలు వ్రాసిన వారికి శ్రీ కె. సుందర్రావుగారు బహుమతులు పంచిపెట్టారు.

### చీరాల

చీరాల - పేరాల శృంగారపేటలో 45 మందియువజన సంఘంలో చేరారు.

శ్రీయుతులు దేవరపల్లిసాల్మన్‌రాజు అధ్యక్షులుగా, ఆనందరావు కార్యదర్శిగా, జాలాది సుబ్బారావు సహాయకార్యదర్శిగా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

జయంతిపేట, హాస్పేటలలో 54 గురు యువజనసంఘంలో సభ్యులుగా చేరారు.

శ్రీ నల్లూరి అబ్రహాము అధ్యక్షులుగా, శ్రీ గోపాల ఆదిశేషు కార్యదర్శిగా, శ్రీ బిక్కి లింగపాలు సహాయకార్యదర్శిగా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

చీరాల యువజనసంఘ సమావేశం మార్చి 8వ తేదీన జరిగింది. తాలూకా యువజనసంఘ కార్యదర్శి నల్లమోతు వెంకటేశ్వర్లు సంఘ ఆశయాలు, నిబంధనావళిని వివరించారు.

తర్వాత 17 గురితో పట్టణ కమిటీ ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు శ్రీ కొన్నిగంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీ [illegible] జమునారావు, శ్రీ కొమ్మిపల్లి ఏసు, కార్యదర్శి. శ్రీ [illegible] నాగభూషణం, సహాయ కార్యదర్శి శ్రీ [illegible] లక్ష్మయ్య

## శ్రీకాకుళంజిల్లా యువజన కార్యాలయం

కాశీబుగ్గ, మార్చి 5

శ్రీకాకుళంజిల్లా యువజన సంఘం ఆర్గనైజింగ్ కమిటీ కార్యాలయం కాశీబుగ్గలో ఏర్పర్చబడింది. కార్యకర్తలంతా యికనుండి "శ్రీ డి. బాలకృష్ణ చౌదరి కన్వీనర్, జిల్లాయువజనసంఘం కాశీబుగ్గపోస్టు, శ్రీకాకుళంజిల్లా" అనే అడ్రసుకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి.

# గన్నవరంతాలూకా యువజన సమావేశం

గన్నవరం, మార్చి 5

గన్నవరం తాలూకా యువజన సంఘం కార్యవర్గ సమావేశం ఇటీవల గన్నవరంలో శ్రీ సూరెడ్డి అర్జునరావుగారి అధ్యక్షతన జరిగింది.

తాలూకా యువజనసంఘ ఆటల పోటీలు మానికొండ గ్రామంలో ఏప్రిల్ 4, 5 తారీఖులలో జరపాలని నిర్ణయించారు.

తాలూకా యువజనసంఘ వైజ్ఞానిక మహాసభ కృష్ణాపురంలో ఏప్రిల్ 10, 11, 12 తారీఖులలో జరపాలని నిర్ణయించారు.

### కాకినాడ

కాకినాడ తాలూకా యువజన సదస్సు శ్రీ జి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను ఇటీవల జరిగింది.

తాలూకా యువజన సంఘ అధ్యక్షుడుగా శ్రీ జి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా డాక్టర్ హుస్సేన్, శ్రీ యస్. వి. రమణారావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ కె. వి. గోపాలస్వామి సంయుక్త కార్యదర్శులుగా, శ్రీ [illegible] సత్యనారాయణమూర్తి, శ్రీ యస్. గంగరాజుగార్లు కార్యవర్గ సభ్యులుగా 11 మంది ఎన్నికైనారు.

### ఏలూరు

ఏలూరుపట్టణ యువజనసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ ఎస్. జి. ఎన్. భట్టాచార్య అధ్యక్షతను జరిగింది.

పట్టణంలో మార్చి 30వ తేదీ నాటికి 1000 మంది సభ్యత్వం చేర్పించాలని, పట్టణంలోని వివిధ వార్డులలో యువజన సంఘములను నిర్మించాలని, ఏప్రిల్ మొదటివారంలో పట్టణ యువజన మహాసభ జరపాలని నిర్ణయించారు.

### కొణిజర్ల

కొణిజర్ల గ్రామయువజనసంఘ సమావేశం ఇటీవల జరిగింది. 30 మంది [illegible]నారు. [illegible] అధ్యక్షులుగా, శ్రీ [illegible] గారు కార్యదర్శిగా, 9 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

# నెల్లూరు పింగాణీ కార్మికుల విజయం

నెల్లూరు, మార్చి 10

నెల్లూరు పింగాణీ ఫ్యాక్టరీలో ఆరు సంవత్సరములు సర్వీసుచేసి టి. ఓబులు అను కార్మికుడు 4-3-1958న చనిపోయాడు. అదేవిధంగా బి. సి. హెచ్. రాఘవులు అను యింకొక కార్మికుడు నాల్గు సంవత్సరముల రెండు మాసములు సర్వీసుచేసి 9-8-1958న చనిపోయాడు. 1958 ఫిబ్రవరిలో ఇండియా సిరమిక్స్ లిమిటెడ్ మేనేజిమెంటుకూ సిరమిక్ వర్కర్సు యూనియన్‌కూ జరిగిన అగ్రిమెంటు ననుసరించి టి. ఓబులు అన్న అగు టి. శేషయ్యకూ, బి. సి. హెచ్. రాఘవులు భార్య వెంగమ్మకూ చనిపోయిన వారివారపు గ్రాట్యుయిటీ సంవత్సరం సర్వీసుకు 15 దినముల జీతంచొప్పున లెక్కచూచి మొదటి వారికి రు. 126-12-0, రెండవ వారికి రు. 81 లు, మేనేజిమెంటు 6-3-59న యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. రామకోటయ్య సమక్షంలో చెల్లించినది. ఈ విజయానికి కార్మికులందరూ చాల సంతోషించారు.

# అర్ధనెల బోనస్ తగ్గింపు

విజయవాడ, మార్చి 7

గుంటూరు జిల్లా కృష్ణా సిమెంటు వర్కర్సు ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం మార్చి 5వ తేదీన శ్రీ ఆకుల శివరామకృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగింది. ప్రతిసంవత్సరం ఎ. సి. సి. మేనేజిమెంటువారు కార్మికులకు 3 నెలలు బోనసుయిస్తూ, ఈసంవత్సరం 2½ నెలలకు మాత్రమే బోనసు యివ్వ నిర్ణయించినందుకు తీవ్ర నిరసన తెలియజేశారు. 3 నెలలు బోనసు యిచ్చేవరకు ఎవరూ బోనసు తీసుకోనవసరం లేదని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

### కసింకోట

అనకాపల్లి తాలూకా శాఖ మేళా ఫిబ్రవరినెల 26, 27 తేదీల్లో ఆర్. డి. ఓ. గారి అధ్యక్షతను జరిగింది

# అమరజీవి విమలా దేవి స్మారకసభ

దెందులూరు, మార్చి

అమరజీవి మొటపర్తి విమలాదేవి తృతీయ స్మారకసభ 8వ తేదీన ఏలూరుతాలూకా దెందులూరులో జరిగింది. సాయంత్రం 4 గంటలనుండి 7 గంటలవరకు వూరేగింపు జరిగింది. 40 జతల ఎడ్లు, రెండు వందలమంది యువకులతో విమలాదేవి చిత్రపటంగల ప్రభ అన్ని పేటలు వూరేగింది.

వివిధ పేటలలో అనేకమంది మహిళలు కొబ్బరికాయలు కొట్టి హారతులు యిచ్చారు. సోదరి విమలాదేవిపట్ల, కమ్యూనిస్టు పార్టీ పట్ల వారికున్న గౌరవాభిమానములను వ్యక్తపర్చారు.

రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరిగింది. తాలూకా మహిళా నాయకురాలు శ్రీమతి గారపాటి కమల సభకు అధ్యక్షత వహించారు.

ఏలూరు మునిసిపల్ వైస్-ఛైర్మన్ శ్రీమతి వి. విమలాదేవి, అన్నే అనసూయ, శ్రీగారపాటి సత్యనారాయణ, అన్నే వెంకటేశ్వరరావుగారలు విమలాదేవి ప్రజాసేవ, ఆమె ఆశయాలైన కమ్యూనిస్టుపార్టీ ఆశయాలు ఎలా ముందుకు పోతున్నదీ వివరించారు. గ్రామ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ సంపెంగ కృష్ణ, విమలాదేవి స్మారక భవనమునకు జరిగిన కృషిని వివరించారు.

ఇప్పటికి రు 509 లు విరాళములు వచ్చాయి. శ్రీ మొటపర్తి చిన కొండయ్యగారు కలప యిచ్చుటకు, శ్రీ వల్లభనేని రాఘవయ్యగారు లారీ పనిచేయుటకు, వి. వెంకట సుబ్బారావుగారు కొంత యిటుక, కో. రామదాసుగారు కొంత వెదురు, వల్లభనేని వీరభద్రరావుగారు ప్రతి సంవత్సరం ½ బస్తా బియ్యం, గుత్తా మాణిక్యాలరావు ఒక రేడియో యిచ్చుటకు వాగ్దానం చేశారు. 'నాటకం'వేయుట ద్వారా రు 870 లు వచ్చాయి. దాతలందరికు వందనములు చేసిన తర్వాత, శ్రీ కోనూరి పున్నయ్యగారిచే "అగ్ని తీర్థయాత్ర" హరికథ కడు రమ్యంగా చెప్పబడింది.

# మధ్య, తక్కువ గ్రేడుల పొగాకు సక్రమమైన రేటుకు అమ్మించాలని విజ్ఞప్తి

ఒంగోలు, మార్చి 13

మధ్య, తక్కువగ్రేడుల పొగాకును సక్రమమైన రేట్లకు అమ్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒంగోలు తాలూకా త్రోవగుంట ఐ. యల్. టి. డి. బ్రాంచి ప్రాంతీయ పొగాకు రైతుల మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ ఐ. ఎల్. టి. డి. కంపెనీవద్ద ఈనెల 10వ తేది శ్రీ గట్టు కోటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. సభకు 300 కు పైగా హాజరైనారు. జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ మాదాల నారాయణస్వామిగారు పొగాకు రైతుల ఇక్కట్లను వివరించారు.

తరువాత తాలూకా రైతుసంఘ కార్యదర్శి ఇమ్మానేని సుబ్బయ్యగారు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సభలో శ్రీ పాటిబండ్ల రంగనాయకులుగారు కూడ మాట్లాడారు.

ఈ సందర్భంలో ప్రభుత్వానికి అయిదు టెలిగ్రాములు పంపబడ్డాయి.

వెంకటగిరి, మార్చి 8

నెల్లూరు జిల్లా వెంకటగిరి పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం గత నెల 12వ తేదీన శ్రీ దేగల వీరస్వామిగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ నూకల రామకృష్ణయ్యగారు కార్యదర్శిగా 9 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

వెంకటగిరి - రాపూరు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని సభవారు ఒక తీర్మానం చేశారు.

# కందుకూరు బస్సు వర్కర్ల విజయం

కందుకూరు, మార్చి 11

నెల్లూరుజిల్లా ఉదయగిరి హెచ్. ఎమ్. ఎస్. మోటారుసర్వీసు యజమానులు, కావలి-ఆత్మకూరు బస్సులో 11 సంవత్సరముల సర్వీసుకల్గిన శ్రీ పి. మహబూబ్ అను కండక్టరును 1-2-1959న అక్రమంగా పనినుండి తొలగించారు తిరిగితనను పనిలోనికితీసుకోవలసిందిగా ఆ కండక్టరు యజమానులను అభ్యర్థించినా ఫలితం లేనందున ఆ కండక్టరు, కందుకూరుడివిజన్ మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్‌కు రిపోర్టు చేసుకున్నాడు. యూనియన్ యీ విషయం నెల్లూరు లేబరు ఆఫీసరుగారికి రిపోర్టుచేసింది. అందుపై నెల్లూరు లేబరు ఆఫీసరు శ్రీ టి. వి. నారాయణరెడ్డిగారు 10-3-59న ఉదయగిరిలో క్యాంపువేసుకొని మేనేజిమెంటునూ, యూనియన్‌నూ పిల్పించి విచారణ జరిపారు. తత్ఫలితంగా మేనేజిమెంటువారు కండక్టరు మహబూబ్‌ను యథాప్రకారం పనిలో తీసుకునేందుకు అంగీకరించారు యూనియన్ పక్షంగా శ్రీ పి. రామకోటయ్య, శ్రీ మహబూబుగారూ, మేనేజిమెంటు పక్షాన ప్రొప్రయిటరూ, లేబరు ఆఫీసరు యెదుట సంతకాలు చేశారు.

# చిట్ టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపురమువద్ద యీ దిగువ సుదహరించిన పనికిగాను సీలువేసిన టెండర్లు ది. 7-4-59 సాయంత్రం గం. 4 ల వరకు శ్రీధవళేశ్వరం సర్కిలు సూపరింటెండింగు యింజనీరు వారిచే ధవళేశ్వరములో వారి ఆఫీసువద్ద తీసుకోబడును. టెండరు డిపోజిటు, టెండరు ఫారములు ఖరీదు వగైరా పని కెదురుగా సుదహరింపబడినవి. టెండరు ఫారము సొమ్ము ఏ పరిస్థితులలోనూ వాపసు కాబడదు.

పని పేరు.— తొర్రిగెడ్డ పంపింగు స్కీమునకు కాండ్యూటునకు మనుయ్యి, సీక్వుతోడు ఇంజను గృహము పనులకు.

2. ధరావతు సొమ్ము : రు 14000
3. టెండరు ఫారము అమ్మకం పన్నుతో సహా రు 15.30
4. టెండరు ఫారములు ఏ తారీఖు నుంచి అమ్మబడేది ' 18-3-59 నుంచి 1-4-59 వరకు.
5. కంట్రాక్టు ఫారము - కె 2.

సూపరింటెండింగు ఇంజనీరు,
ధవళేశ్వరం సర్కిలు,
ధవళేశ్వరం, 28-2-59



Stockists Paramount M Stores & Sri Rama Krishna M Stores, Visakhapatnam, Sri Krishna M Stores, Anakapalli, P Ganga Raju & Sons Tuni, Ratna M Stores & Sri Ramdas M Stores, Kakinada Krishna M Stores Rajamundry, City Chemists, Sri Laxmi M Stores & City M Stores, Vijayawada United M Stores Srikakulam Eastern D House, Vijayanagaram

Agents for Andhra State
The Raju M Stores, Vizianagaram
Agents for Madras Presidency
Victor & Co (I) Pvt Ltd Madras 3
& C J Sheth, Madras 1
Agents for Mysore State
C J Sheth & Co Bangalore
Manufacturers
Imperial Pharmaceuticals, Bombay 10

# టెండరు నోటీసు

కృష్ణాజిల్లా యలమర్రు పంచాయితీకి కావలసిన యీ దిగువ కనబరచిన వస్తువులు సప్లయిచేయుటకున్నూ, పనులుచేయుటకున్నూ 25-3-59వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు యీ దిగువ సంతకము చేసినవారికిగాని, లేక వారిచే అనుమతి పొందినవారికిగాని కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదేరోజున 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు తదితర వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

| పని పేరు | ఎస్టిమేటు మొత్తము | చెల్లించవలసిన డిపాజిటు |
|---|---|---|
| 1. చిన్నాకాల్వ పడమరబజారుకు మెటలు చేయుట | రు. 1500/- | రు. 75/- |
| 2. శ్రీపతివారివీధికి బ్రిడ్జినుండి పూరచెర్వువరకు మెటలుచేయుట | రు. 1500/- | రు. 75/- |
| 3. హరిజనవాడవద్ద పార్కును, రేడియోరూమును నిర్మించుట | రు. 4800/- | రు. 240/- |
| 4. ఈ పంచాయితీకి 1959-60వ సం॥నకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు | | రు. 10/- |
| 5. ఈ పంచాయితీ [illegible] కావలసిన [illegible] (Spare Parts) 1959-60వ సం॥నకు సప్లయిచేయుటకు | | రు. 25/- |

(సం.) యం. వి. రాఘవయ్య,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

# ఆంధ్రదేశ ప్రణాళికలో విద్యకు కేటాయించిన మొత్తం విరగ్గోత

## ఆ డబ్బంతా ఖర్చుపెట్టడం కష్టమని విద్యాపద్దు ప్రవేశపెడుతూ మంత్రి ప్రసంగం

హైదరాబాద్, మార్చి 14

"ఆంధ్రదేశ ప్రణాళికలో విద్యకు కేటాయించిన మొత్తాన్ని తగ్గించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తోంది. కేటాయించబడిన 12 కోట్ల 79 లక్షల్నీ పూర్తిగా ఖర్చు చేయడం కష్టం" అని ఆంధ్ర శాసనసభలో విద్యా పద్దును ప్రవేశపెడుతూ విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు అన్నారు.

శ్రీ పట్టాభి రామారావు తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు (తొలి భాగాలను నిన్ననే యిచ్చాం—సం.)

ఆంధ్రలో ప్రైవేటు మేనేజిమెంటు క్రిందవున్న ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే కార్యక్రమం 1959-60 ఆఖరుకు పూర్తి అవుతుంది. ప్రస్తుతం ఈ కార్యక్రమం అనంతపురం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా, చిత్తూరు జిల్లాలలో ప్రవేశపెట్టబడుతోంది. 1959 - 60 లో మిగతా జిల్లాలలో ప్రవేశపెడతాము.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో 250 మంది విద్యార్థులతో వరంగల్లులో ఒక ఇంజనీరింగు కళాశాలను, ప్రొద్దుటూరు (కడప జిల్లా), నిజామాబాదుల్లో పాలీటెక్నిక్ స్కూళ్ళను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తృతీయ ప్రణాళికాంతానికి రాష్ట్రమంతటా 6-11 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య ప్రవేశపెట్టాలంటే 21 కోట్లు ఖర్చవుతుంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎంతవరకు సహాయం చేస్తుందో తెలుసుకొన్న తరువాత ప్రభుత్వం యేమి చేయాలనే విషయం నిర్ణయిస్తుంది.

విద్యావంతుల్లో నిరుద్యోగం తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం తయారుచేసిన పథకం క్రింద, అదనంగా 16 వందల ప్రాథమికోపాధ్యాయపదవులను మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. ఇందుకై 24 లక్షలు బడ్జెట్ లో కేటాయించబడ్డాయి.

బాలికలకు విద్యా సౌకర్యాలు ఏర్పాటుచేసే [illegible] పథకాన్ని కూడ [illegible] నిశ్చయించాము. ఈ పథకం క్రింద విద్యాబోధన స్కాలర్ షిప్పులు మొదలగు వాటికి 18 లక్షలు కేటాయించబడ్డాయి.

ఆంధ్రలో మరో 8 బేసిక్ ట్రైనింగు స్కూళ్ళు, 6 సెకండరీ ట్రెయినింగు తరగతులు ప్రారంభించనున్నాము. ఇందులో ముస్లిం స్త్రీల కోసం ఉరుదులో శిక్షణ ఇచ్చే తరగతులు కూడ ఉంటాయి. తెలంగాణాలో మరో 5 బేసిక్ ట్రెయినింగు స్కూళ్లు స్థాపించబడతాయి. తెలంగాణాలో ఖాళీగావున్న ఉపాధ్యాయ పదవులను భర్తీచేయడంలోనూ, నూతన పాఠశాలల స్థాపనలోనూ లోగడ జరిగిన జాప్యం ఇకేమాత్రమూ కొనసాగకూడదని తెలంగాణా ప్రాంతీయ కమిటీ చేసిన నిర్ణయాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా 1057 మంది ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. వచ్చేసంవత్సరం మరో 864 మందిని నియమించాలని నిర్ణయించాము. వచ్చే సంవత్సరానికి ఆంధ్రలో మరో 808 మంది ఉపాధ్యాయ పదవులను మంజూరుచేశాము.

1957 మార్చి ఆఖరుకు రాష్ట్రంలో పాఠశాలలులేని కేంద్రాలు 4400. ఈ కేంద్రాలలో పాఠశాలలు స్థాపించడానికై ప్రభుత్వం తగుచర్యలు తీసుకొంటోంది. వచ్చేసంవత్సరం ఆఖరుకు పాఠశాలలేని కేంద్రమంటూ వుండదు.

పంచాయితీ సమితులు ఉన్నచోట ప్రాథమిక పాఠశాలలను ఈ సమితులే నిర్వహిస్తాయి.

ప్రస్తుతమున్న 12 సంవత్సరాల కోర్సు స్థానే 11 సంవత్సరాల కోర్సు ప్రవేశపెట్టబడుతోందనే విషయం సభవారికి తెలుసు. ఈమార్పు తీసుకొని రావడానికి 7 సంవత్సరాలు పడుతుంది ఇది 1960-61 లో ప్రారంభమవుతుంది.

యస్. యస్. యల్. సి. పరీక్షల్లో చాలామంది విద్యార్థులు తప్పిపోతున్నందుకు కారణాలు విచారించడానికై నియమించబడిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఇది ప్రస్తుతం ప్రభుత్వపరిశీలనలో ఉన్నది. స్థానిక సంస్థలు, పాఠశాల భవనాలను నిర్మించడానికి, పరికరాలు కొనడానికి, పిల్లలకు ఆటస్థలాల ఏర్పాటు చేయుడానికి చేసే వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం సగం భరిస్తుంది.

ప్రాచ్యభాషా ఉన్నత పాఠశాలలలోని విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వటానికి వచ్చే విద్యాసంవత్సరంనుండి విద్యార్థుల స్కాలర్ షిప్పులకోసం 2 వేల రూపాయలు కేటాయించాము.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన ఫాల్గుణమాసం
శుద్ధ సప్తమి తె. 2-41
రోహిణి రా. 9-46

## దుర్గాపూర్ లో బొగ్గు బట్టీ

### రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

దుర్గాపూర్, మార్చి 14

రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాదు నేడు దుర్గాపూర్ లో (పశ్చిమబెంగాల్) బొగ్గుబట్టీ యంత్రాగారానికి ప్రారంభోత్సవం చేశారు.

టాటా ఉక్కు కంపెనీలో గల బొగ్గుబట్టీ యంత్రాగారం తర్వాత ఇదే పెద్ద యంత్రాగారం. రోజువారీ ఇది 1400 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుంది. అదిగాక రసాయనిక, ఇంజనీరింగు, ఫౌండ్రీల పరిశ్రమలకు కావలసిన ప్రధాన ముడిపదార్థాల్లో ఒకటైన వాణ్యమైన గట్టి బొగ్గు (ఒక రకమైన బొగ్గు) వెయ్యిటన్నులను ఉత్పత్తి చేస్తుంది. పశ్చిమ బెంగాలు ప్రభుత్వం దుర్గాపూర్ లో పారిశ్రామిక పథకం క్రింద పెట్టుబడి 7 కోట్ల 25 లక్షల రూపాయలలోనూ. దీనికి 4 కో. 8 లక్షల ఖర్చు అయింది. కలకత్తాకు దుర్గాపూర్ 98 మైళ్ళుంది.

ఆర్థిక దృష్ట్యాచూస్తే, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోనూ, పెద్ద, చిన్న పరిశ్రమల్లో దుబారా, ఎక్కువగా వుంటని, కలకత్తా నగరంలో బొగ్గు ఇండ్లలో ఉపయోగించినపుడుగాని, రైళ్లలో ఉపయోగించినపుడు గాని ఎంతో వృథా అయిపోతోందని రాష్ట్రపతి అన్నారు. ఈ యంత్రాగారం అట్టి బొగ్గు దుబారాను తొలగించే మార్గాన్ని చూపుతుందని రాష్ట్రపతి అభిలషించారు.

## కేరళ శాసనసభలో రోజూ వాకౌట్లు

### మానివేయమని శ్రీమతి ఇందిరాగాంధీ ఆదేశం ?

న్యూఢిల్లీ, మార్చి 14

శాసనసభనుండి రోజూ వాకౌట్ చేసే పద్ధతి మానుకోవలసినదిగా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ కేరళ కాంగ్రెసు నాయకులను ఆదేశించినట్లు రూఢిగా తెలుస్తోంది. కేరళలో ప్రతిపక్షం పార్లమెంటు సాంప్రదాయాలకు అనుగుణ్యంగా ప్రవర్తించవలసిన ఆవశ్యకతనుగూడ శ్రీమతి ఇందిరాగాంధీ నొక్కి చెప్పిందని తెలుస్తోంది.

కేరళరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవి ఎన్నిక విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభననుగూర్చి చర్చించడానికై ఢిల్లీకి శ్రీ చాకో, ఎ. ఆర్. శంకర్, దామోదరమీనన్ గార్లను ఆహ్వానించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రతిష్టంభనను పరిష్కరించడానికి ఇటీవల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

శ్రీ దామోదరమీనన్ అధ్యక్షుడుగా ఎన్నిక కావాలని కాంగ్రెసు అధిష్టానవర్గం అభిమతం. కాని మెజారిటీ బలం వున్న చాకో శ్రీ మీనన్ అభ్యర్థిత్వాన్ని సమర్థించడం లేదు.

* * *

చైనాలోని షాంఘై నగరంలోని నమూనాలను తయారుచేసే విద్యా సంస్థలు 980 రకాల పరిశ్రమల నమూనాల్ని తయారుచేశాయి.

## భారతదేశపు ధాన్యం ఉత్పత్తి కొత్తరికార్డు

న్యూఢిల్లీ, మార్చి 14

భారతదేశం ధాన్యం ఉత్పత్తిలో ఈ సంవత్సరం కొత్తరికార్డును స్థాపించినది. 1958 - 59 సంవత్సరములో, 2 కోట్ల 97 లక్షల టన్నులధాన్యం ఉత్పత్తి అయింది. 56-57 సంవత్సరములో 2 కోట్ల 83 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది.

సాగులోఉన్న భూమి 58-59 సంవత్సరములో 8,15,90,000 ఎకరాలు.

పండిన ధాన్యం 2,97,21,000 టన్నులు.

అదనపు పంటకు, అదనపు భూమి సాగవటం కాక ఎకరం పంట ఉత్పత్తి పెరగటమే కారణము.

57-58 సంవత్సరం సాగుబడి భూమి- 7,94,47,000 ఎకరాలు
,, పండిన పంట - 2,48,85,000 టన్నులు

## నాగపూర్ తీర్మానాలు శ్రీ తిమ్మారెడ్డికి శిరోధార్యాలేనట!

హైదరాబాద్, మార్చి 14

భూసంస్కరణలపై నాగపూర్ తీర్మానాలను అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత కాంగ్రెస్ మంత్రులపైన, కాంగ్రెస్ సభ్యులపైన మాత్రమే గాక, కాంగ్రెస్ సానుభూతిపరుల మీదకూడా ఉందని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నిన్న ఆంధ్ర శాసనసభలో అన్నారు.

ఆయన వ్యవసాయ పద్దుపై జరిగిన చర్చకు సమాధాన మిస్తూ, కాంగ్రెస్ ఒక ప్రజాస్వామ్య సంస్థ గనుక చర్చల దశలో భిన్నాభిప్రాయాలను వ్యక్తంచేసే అవకాశం వుందన్నారు. కొన్ని పార్టీలలో వలెగొంతు నొక్కి కాంగ్రెస్ లో అభిప్రాయాలనుమింగింపజేయరని తిమ్మారెడ్డిగారు వ్యాఖ్యానించారు. నాగపూర్ తీర్మానాలను కాంగ్రెస్ అంగీకరించడంతో కొన్ని పార్టీల చేతుల నుండి ఆకర్షణీయమైన కొన్ని నినాదాలు జారిపోయాయని అన్నారు. (వి. వి.)

# ఎరువుల బ్లాక్ మార్కెట్ జరుగుతున్న మాట నిజమే!

## శాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఒప్పుకోలు

[విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి]

హైదరాబాద్, మార్చి 14

ఎరువుల విషయంలో కొంత బ్లాక్ మార్కెట్ జరుగుతున్నమాట వాస్తవమేనని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నిన్న శాసన సభలో ఒప్పుకున్నారు.

శ్రీ తిమ్మారెడ్డి వ్యవసాయ పద్దుపై చర్చకు సమాధానం ఇస్తూ ప్రసంగించారు.

రసాయనిక ఎరువులు కొరత ఉండటంవలననూ, రాష్ట్రానికి కావలసిన మేరకు ఎరువులను కేంద్రం సరఫరా చేయకపోవడం వలననూ ఈవిధంగా జరుగుతోందని మంత్రి అన్నారు. సభ్యులు ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడానికి బదులు, ప్రజలనుండి విరాళాలు వసూలుచేసి ఎరువులఫ్యాక్టరీని నిర్మించడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి సహాయపడవలసిందని తిమ్మారెడ్డిగారు అన్నారు. అప్పుడు రైతుకు కావలసినన్ని ఎరువులు లభ్యమవుతాయన్నారు.

సన్నరకం బియ్యాన్ని బొంబాయి తదితర రాష్ట్రాలకు ప్రభుత్వవ్యాపారం ద్వారా ఎగుమతిచేసి కొంత లాభం గడించడంలో తప్పు ఏమిటో తనకర్థం కావడంలేదని అన్నారు. ఇందుకు తాము ఎంత ధరపెట్టి కొనడానికైనా సంసిద్ధమని అన్నారు. అయితే ముతకరకాల బియ్యంవిషయంలో లాభంతీయడానికి ప్రభుత్వం ఎంతమాత్రం ప్రయత్నించదనీ సామాన్య ప్రజలకు ఈ బియ్యాన్ని అందజేయవలసిన అవసరం ఉండటమే దీనికి కారణమని అన్నారు. అయితే ఇదంతా ఇంకా సూత్రప్రాయంగా ఆలోచనలో ఉందే తప్ప ఆహారధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారం గురించి ఇదమిత్థంగా ప్రభుత్వం ఏనిర్ణయానికి రాలేదన్నారు.

ఉత్పత్తి ఖర్చులతో పోల్చి చూస్తే ప్రస్తుతం ఉన్న ఆహారధాన్యాల ధరలు ఏమంత ఎక్కువగా లేవని తిమ్మారెడ్డిగారు అన్నారు. ఖర్చులకు కుదింపుచేసి తాను గత సమావేశంలో సమర్పించాననీ, దానికంటె ఎక్కువ శాస్త్రీయ పద్ధతిలో ఈ ఖర్చుల పట్టీ తయారుచేసి వచ్చే బడ్జెట్ నాటికి సమర్పించగలనన్నారు.

సిన్హా సూత్రం గురించి, పంచదార చెరకు రైతులకు యిచ్చే బోనసును గురించి మాట్లాడుతూ అది ఫ్యాక్టరీలకు - ఉత్పత్తిదార్లకు మధ్య స్వచ్ఛందంగా జరిగిన ఒప్పందమనీ, దీనిని అమలుజేయడానికి చట్టరీత్యా ఎట్టి నిబంధనా లేదనీ అన్నారు.

వ్యవసాయ పద్దుకు కేటాయించిన మొత్తాలను వినియోగించలేక పోవడానికి కారణం బుల్ డోజర్లు లభ్యం కాకపోవడం, విదేశీద్రవ్యం కొరత, వ్యవసాయ క్షేత్రాలకు కావలసిన భూముల స్వాధీనంలో యిబ్బందులు అని మంత్రి తెలియజేశారు.

# అస్సాంఅగ్గిపెట్టెలఫ్యాక్టరీలో 600 కార్మికుల నిరశనవ్రతం

దుబ్రి (అస్సాం), మార్చి 14

దుబ్రిఅస్సాంఅగ్గిపెట్టెలఫ్యాక్టరీలో మానేజిమెంటు తమ కోర్కెల నంగీకరించలేదన్న కారణంగా బుధవారం నుండి 600 మంది కార్మికులు నిరశన [illegible]న్నారు.

[illegible]

## చైనా, జపానులకు ప్రభుత్వ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, [illegible]

[illegible]

## దివి తాలూకాలో బహిరంగసభలు

### కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ సందర్భంలో

చల్లపల్లి, మార్చి 14

కమ్యూనిస్టుపార్టీ నిధివసూళ్ళ సందర్భంలో దివితాలూకాలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల బహిరంగ సభలు యీ దిగువవిధంగా ఏర్పాటు చేయబడ్డాయి.

శ్రీ తమ్మెల నాగిరెడ్డి అవనిగడ్డ - మార్చి 17; శ్రీ కడియాల గోపాలరావు కోసూరు - మార్చి 21, దాలిపర్రు 22, మంగళాపురం 23, చినముత్తేవి 24, శ్రీ మాకినేని బసవపున్నయ్య వడకుదురు సెంటరు - మార్చి 23; శ్రీ చండ్ర రాజేశ్వరరావు కోడూరు - మార్చి 25, మోపిదేవి 26, గూడపాడు 27, నాగాయలంక 28.

ఈ కార్యక్రమాన్ని ఆయా ప్రాంతాల కౌన్సిలు సభ్యులు గమనించి, ఆయా తేదీలకు తమ ప్రాంతాల నిధి వసూళ్ళ కార్యక్రమాన్ని పూర్తి చేసి నిధి సమర్పించాలని తాలూకా కౌన్సిల్ తరఫున శ్రీ ఎం. బాలభాస్కరరావుగారు విజ్ఞప్తిచేస్తున్నారు.

## ఇండోనేషియాలో డచ్చితోటల జాతీయం

జకార్తా, మార్చి 15

ఇండోనేషియాలో, 227 డచ్చితోటలను జాతీయం చేయడానికి ఇండోనేషియా ప్రభుత్వం నిశ్చయించింది. క్రిందటినెలలో 38 డచ్ పుగాకు తోటలను జాతీయం చేసినది.

## విమానప్రమాదం

కలకత్తా, మార్చి 14

ఐ. ఏ. సి. డకోటా విమానం ప్రమాదానికి లోనైంది. వివరాలు తెలియలేదు. అందులోగల 7 గురు ప్రయాణీకుల సంగతి తెలియదు.

## ఆంధ్ర ప్రదేశ్ లో సుఖరోగ చికిత్సాలయాలు

### రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన

హైదరాబాద్, మార్చి 14

1959-60 సంవత్సరంలో అనంతపురం, కాకినాడ, మచిలీపట్నం, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లా ఆస్పత్రులలో సుఖరోగ చికిత్సా కేంద్రాల్ని నెలకొల్పాలని ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ద్వితీయ ప్రణాళికాంతానికి ప్రతిజిల్లా వైద్య కేంద్రంలోను ఒక సుఖరోగ చికిత్సాలయాన్ని ఏర్పాటు చేయాలనికూడా ప్రభుత్వ సంకల్పం.

ఈ రోగ నివారణ మందులు, విష క్రిమి సంహార మందులు రోగులకు ఉచితంగా సప్లయి అవుతాయి. సుఖరోగ వైద్య పరిశోధనాగారాన్నొకదాన్ని నెలకొల్పాలని కూడా ప్రభుత్వ ఆలోచన. (వి. వి.)

## నాజీ పరిపాలనను పోలిన దక్షిణ రొడీషియా చర్యలు

### మధ్యాఫ్రికా బిషప్ విమర్శ

బలవాయో, రొడీషియా, మార్చి 14

ఇటీవల దక్షిణ రొడీషియా ప్రభుత్వం తలపెట్టిన కొన్ని స్థానిక చట్టాలు నాజీ హిట్లర్ పరిపాలనను జ్ఞప్తికి తెస్తున్నాయని మధ్యాఫ్రికా ఆర్చిబిషప్ రివరెండ్ హగ్స్ నేడు అభివర్ణించారు.

మొన్న గురువారం నాడు రొడీషియా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "చట్ట వ్యతిరేక సంఘాల బిల్లు" పై వ్యాఖ్యానిస్తూ హగ్స్ పైవిధంగా అన్నారు. దక్షిణ రొడీషియాలో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు"ను శాశ్వతంగా నిషేధించడమే ఈ బిల్లు ఉద్దేశం.

## గుంటూరు జిల్లాలో శ్రీ వాసుదేవనాయర్ (యం. పి) కార్యక్రమం

28 వ తేదీ ఒంగోలు
29 ,, సత్తెనపల్లి
30 ,, చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ఏప్రిల్ 1, 2, 3 తేదీలలో గుంటూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఫండు వసూళ్ళ కార్యక్రమంలో పర్యటిస్తారు.

## న్యాసాలాండ్ నాయకుల [illegible]

[illegible]

న్యాసాలాండ్ లో అరెస్టయిన నాయకులందర్నీ డిటెయిన్ చేసినట్లు బులవాయోలోని ఒక జైలునుండి తనకొక లేఖ అందిందని బ్రిటిష్ పార్లమెంటులోని లేబర్ సభ్యుడైన ఫెన్నర్ బ్రాక్వే నేడు వెల్లడించారు.

ఈ నాయకుల్లో కొందరు గాయపడ్డారని, వారికి సరైన వైద్య సౌకర్యం లభించడంలేదని, జైల్లోని పరిస్థితులు నాజీ పద్ధతుల్ని మించిపోతున్నాయని ఆ లేఖలో వుంది.

## వచ్చేనెలలో పాక్ ఉన్నతాధికార సమావేశం

కరాచీ, మార్చి 14

దేశంలో పరిస్థితి నంతటిని గూర్చి సమీక్షించేందుకై వచ్చేనెలారంభంలో ఉన్నత స్థాయిలో ఒక సమావేశం జరుగనున్నదని పాకిస్తాన్ నియంత ఆయూబ్ ఖాన్ చెప్పారు. ఈ సమావేశానికి ఆయూబ్ ఖాన్ అధ్యక్షత వహిస్తారు.

## వరంగల్ జిల్లా డెమోక్రటిక్ పార్టీ సదస్సు

హైదరాబాద్, మార్చి 15

వరంగల్ జిల్లా డెమోక్రాటిక్ పార్టీ సమావేశం ఏప్రిల్ 5 న వరంగల్ లో జరుగుతుంది. ఈ సమావేశానికి డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ గౌతు లచ్చన్న, కాశాని వెంకటరత్నం, శ్రీహయగ్రీవాచార్యులుగార్లు, వీరుగాక ప్రజాపార్టీ శాసనసభ్యులు కూడా పాల్గొంటారు. శ్రీ కె. విఠల్ రావు అధ్యక్షులుగాను, శ్రీ గోపికృష్ణన్, శ్రీ చంద్రమౌళి గార్లు ఉపాధ్యక్షులుగాను, కార్యదర్శులుగా శ్రీ ఎస్. రామానాచారి, పురుషోత్తమరావు, శ్రీ జె. లింగమూర్తి గార్లు, మరొక 40 మంది సభ్యులతోను ఒక ఆహ్వాన సంఘం ఏర్పడింది. (వి. వి.)

## హైదరాబాద్ విశేషాలు

### రష్యన్ పప్పెట్ కళాకారుల రాక

హైదరాబాద్, మార్చి 14

రష్యన్ ఆటబొమ్మల (పప్పెట్) ప్రదర్శన డైరక్టర్ డి గ్రిటోవ్, ఆయన సతీమణి, డిప్యూటీ డైరక్టరూ నేటి సాయంత్రం మద్రాసునుండి యిక్కడికి వచ్చారు. వీరికి విమానాశ్రయంలో ఘనస్వాగతం మిచ్చారు. కేంద్ర [illegible] శాఖ డైరక్టర్ శ్రీ టి. శేషాచారి, సమాచార, ప్రజా సంబంధాలశాఖ డైరక్టర్ శ్రీ నరసింగరావు ప్రభృతులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అతిథులకు స్వాగతమిచ్చారు. భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం తరఫున శ్రీ కె. టి. షా, శ్రీమతి ఎ. ఆర్. భగే, భారత థియేటర్స్ ఆంధ్ర శాఖ తరఫున శ్రీ కృష్ణగార్లు కూడా పాల్గొన్నారు.

మార్చి 15న ఎగ్జిబిషన్ థియేటర్ లో ప్రత్యేక ఆహ్వానితుల ఎదుట రష్యన్ కళాకారులు ఒక ప్రదర్శన యిస్తారు. మార్చి 16 న ఇదే థియేటర్ లో ప్రజలందరికి మరో ప్రదర్శన వుంటుంది. (వి. వి.)

## గుంతకల్లులో అగ్నిప్రమాదం

గుంతకల్లు మార్చి 14

గుంతకల్లులోని 13 వ వార్డులో ఈనెల 9 న అగ్నిప్రమాదం సంభవించి 16 గుడిసెలు, ప్రక్కనవున్న గడ్డివాములు కాలిపోయాయి. దాదాపు 10 వేల రూపాయల ఆస్తి నష్టమై పోయింది.

ప్రక్కనే ఫైర్ స్టేషన్ వుండికూడా ప్రమాదాన్ని నివారించలేకపోయింది. టాంకులో నీరు స్టాకు పెట్టలేదు. పైగా ఇంజను పనిచేయలేదు. ఫైర్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ అశ్రద్ధయే యిందుకు కారణమంటున్నారు.

ఈ మధ్యనే సత్యనారాయణపేటలో 8 కొట్టాలు కాలిపోయినవి. అక్కడ కూడా ఫైర్ ఇంజన్ పని చేయలేదు. అక్కడున్న రైల్వే కార్మికులు ఫైర్ ఇన్ స్పెక్టర్ ను ప్రశ్నిస్తే "మీ రైలు యింజన్లు మాత్రం బాగా నడుస్తున్నాయా" అని ఎదురు ప్రశ్న వేశాడట.

## ఆదోనిలో పశు ప్రదర్శన

ఆదోని, మార్చి 14

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతపు ప్రథమ పశు, కోళ్ళ ప్రదర్శనము, పశుసంవర్థక శాఖ ఆధ్వర్యాన ఫిబ్రవరి 27 నుండి మార్చి 1 వ తేదీ వరకూ జరిగినది.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ రాచోటి సుబ్బయ్యగారు ప్రదర్శనమునకు ప్రారంభోత్సవం చేశారు. కమీషనరు శ్రీరామమూర్తిగారు అధ్యక్షత వహించారు. జిల్లా పశు వైద్యశాఖాధికారి శ్రీ మహమ్మద్ యూసఫ్ గారు పశుగణాభివృద్ధి విషయం వివరించారు. స్థానిక పశువులడాక్టరు శ్రీ బి. వెంకటేశ్వర్లు వందనసమర్పణ చేశారు. తరువాత ఆదోని సమాజాభివృద్ధి కేంద్రంవారి వైజ్ఞానిక ప్రదర్శనములు జరిపించబడినవి. పశుపోషణ, వ్యాధినివారణ మొదలగు విషయములపై చలనచిత్రములు ప్రదర్శించబడినవి. సుమారుమూడువందల పశువులు, కోళ్లు, గొర్రెలు మొదలయినవి ప్రదర్శనములో పాల్గొన్నవి.

మార్చి మొదటి తేదీన కలెక్టరు శ్రీ వై. పిచ్చిరెడ్డి మేలిజాతి పశువులకు బహుమతులు పంచిపెట్టారు.

## నాగార్జున సాగర్ ఎన్. జి. వోల సమావేశం

హైదరాబాదు, మార్చి 15

మార్చి 7 వ తేదీన ఎన్. జి. వోల సంఘం నాగార్జునసాగర్ వర్కమన్స్ క్లబ్ ఆవరణలో సమావేశమై ఈ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

అధ్యక్షుడు : శ్రీ సి. కలాధరరావు.

ఉపాధ్యక్షుడు : శ్రీ పి. మేఘనాధరెడ్డి.

కార్యదర్శి : శ్రీ ఎమ్. జి. హనుమంతరెడ్డి.

సంయుక్త కార్యదర్శులు : శ్రీయుతులు కె. వి. కృష్ణమూర్తి, సదాశివరావు గార్లు.

కోశాధికారి : శ్రీ భద్రిరాజు, మరో తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు.

కార్యవర్గం ఈ నెల 22 వ తేదీని సమావేశమై కొత్తవేతనాల స్కేళ్లను గూర్చి చర్చిస్తుంది. (వి. వి.)

## యువజనసంఘానికి రవి ఆర్టుథియేటర్ వారి విరాళం

ఉయ్యూరు, మార్చి 13

కృష్ణాజిల్లా యువజనసంఘ నిధి సేకరణకై ఉయ్యూరులో రవి ఆర్టుథియేటర్సు (మద్రాసు)వారి రక్తకన్నీరు నాటకం మార్చి 11 వ తేదీన ప్రదర్శించబడింది. ఆ సందర్భంలో నిర్మాత, దర్శకులు, నటుడు అయిన శ్రీ నాగభూషణంగారు ఆర్టుథియేటర్సు తరఫున జిల్లా యువజనసంఘానికి రు 100/- విరాళం యిచ్చారు. నాటకం ముగియగానే, శ్రీ నాగభూషణం, పెనుమాళ్ళు, శ్రీమతి సీత ప్రేక్షకులమధ్యకు వెళ్ళి రు 60-1-3 వసూలుచేసి యువజనసంఘ నిధికి సమర్పించారు.

## కొండపల్లి రసకర్పూరం పరిశ్రమ క్షీణదశ

కొండపల్లి, మార్చి 12

ముడిపదార్థమైన పాదరసం మార్కెట్ లో కంట్రోలు ధరకు లభ్యంకాక పోవడంవల్ల కొండపల్లి రసకర్పూరం పరిశ్రమ మూడు సంవత్సరాలనుండి క్షీణిస్తున్నదని రసకర్పూరం వ్యాపారస్థులు నిన్న ఇక్కడ ప్రదేశ్ పరిశ్రమల డైరెక్టరుకు విన్నవించారు.

ఈ పరిశ్రమ భారతదేశంలో కొండపల్లిలోనే కలదు. ఈ పరిశ్రమ 50 సంవత్సరాల క్రితం ఇక్కడ ప్రారంభించబడింది.

పాదరసం దిగుమతికి తమకు లైసెన్సులు మంజూరు చేయాలని, ఈ పరిశ్రమను తిరిగి ప్రోత్సహించాలని వ్యాపారులు డైరెక్టరును కోరారు.

వచ్చే లైసెన్సింగ్ పీరియడ్ నుండి తప్పక సహాయంచేస్తానని డైరెక్టరు వాగ్దానంచేశారు.

ప్రదేశ్ పరిశ్రమల శాఖ డైరెక్టరు, కృష్ణాజిల్లా పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టరు కొండపల్లి గ్రామంలోని బొమ్మల పరిశ్రమను, ప్రభుత్వ బొమ్మల పాఠశాలను, రసకర్పూరం పరిశ్రమను పరిశీలించారు.

## పరుచూరు మోటారు కార్మిక సమావేశం

పరుచూరు, మార్చి 10

గుంటూరుజిల్లా పరుచూరు మోటారు వర్కర్సు యూనియన్ కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు శ్రీచల్లా వెంకటాచలంగారి అధ్యక్షతను ఈ నెల 4 వ తేదీన జరిగింది.

ఇటీవల గుంటూరు - పరుచూరు బస్సురూటులో 3 సంవత్సరములనుండి పనిచేస్తున్న కండక్టరు శ్రీ వి. యల్. నరసింహంగారిని అక్రమంగా తొలగించిన యజమానిచర్యను ఖండిస్తూ తీర్మానించారు.

[illegible] లారీమీద డ్రైవరుగాపని [illegible] సీతారామయ్యను అకారణంగా తొలగించినందుకు యజమాని చర్యను ఖండించుచూ, తక్షణమే సీతారామయ్యను పనిలో పెట్టుకోవాలని కోరుతూ తీర్మానించారు.

ఏప్రిల్ మూడవవారంలో గుంటూరులో జరుగనున్న ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ మహాసభకు రు 50/-లు విరాళాలు వసూలుచేసి పంపాలని తీర్మానించారు.

గుంటూరు - పరుచూరు బస్సు రూటులో ప్రస్తుతంవున్న ప్రత్తిపాడు నైట్ హాల్టును ఎత్తివేయాలని ఆర్.టి.ఓను కోరుతూ తీర్మానించారు.

## హైయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు

హైదరాబాద్, మార్చి 11

దక్షిణభారత హిందీ ప్రచారసభ - ఆంధ్ర కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారిట్లు వ్రాయుచున్నారు:

"ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమువారి మధ్య హైయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్ళలో హిందీని బోధించుటకై నెలకు ముప్పది రూపాయల వేతనము మీద పార్టుటైము హిందీ అధ్యాపకులను నియమించుకొనుటకు అనుమతి నొసగియున్నారు. అట్టి నియామకమునకై యోగ్యులైన హిందీ అధ్యాపకుల దరఖాస్తులను పంపవలసినదిగా కొన్ని జిల్లా బోర్డుల నుండి మాకు ఉత్తరములు వచ్చినవి. కనీసం దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి రాష్ట్ర భాషా విశారద పరీక్షలో ఉత్తీర్ణులైనవారు ఆంధ్రప్రదేశ్ లోని హైయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్లలో పార్టు టైం హిందీ అధ్యాపకులుగా పని చేయదలచినచో యీ మార్చి నెలాఖరులోగా తమ తమ దరఖాస్తులను విశారద సర్టిఫికేటు నకలుతో సహా 'కార్యదర్శి, దక్షిణ భారత హిందీ ప్రచార సభ - ఆంధ్ర, ఖైరతాబాదు, హైదరాబాదు- 4 అను చిరునామాకు పంపినచో వాటిని ఆయా జిల్లా బోర్డులకు పంపగలము."

బాన్, మార్చి 13

బ్రిటిషు ప్రధాని మాక్మిలన్ బాన్ సంచారం నేటితో ముగిసింది.

## శాసనసభలో ప్రశ్నోత్తరాలు

### రాజకీయబాధితులకై కేంద్రసహాయ పథకం

హైదరాబాద్, మార్చి 14

రాజకీయ బాధితుల సంక్షేమానికి కేంద్ర ప్ర[illegible] ఒక అఖిల భారత ప[illegible] తయారుచేస్తోందనీ, ఈ [illegible] తెలియజేశా[illegible] శ్రీ సంజీవరెడ్డి శాసనసభలో [illegible] తెలియజేశారు. ఇటువంటి [illegible] పాల్గొనడానికి రాష్ట్ర ప్రభుత్వం తన సంసిద్ధతను యిదివరకే తెలియజేసిందని అన్నారు. రాష్ట్రం ఎంత ఖర్చుపెడితే కేంద్రం అంతే మొత్తం మంజూరు చేసే పద్ధతిపై ఈ పథకం ఉంటుందని ఆయన తెలియజేశారు.

### విద్యుచ్ఛక్తి సరఫరా

నెల్లూరుజిల్లా కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలలో వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా ప్రభుత్వానికి దరఖాస్తు లందాయని నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎల్లమందారెడ్డి ప్రశ్నకు సమాధానం యిచ్చారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తోందని మంత్రి అన్నారు.

### జగిత్యాలకు విద్యుచ్ఛక్తి

రామగుండం పవర్ స్టేషన్ నుండి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల పట్టణానికి ఈ యేడు విద్యుచ్ఛక్తిసరఫరా ప్రారంభమవుతుందనీ, వచ్చే యేడు సిరిసిల్లకు సరఫరా అవుతుందనీ శ్రీ ఎల్లమందారెడ్డి ప్రశ్నకు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి సమాధానం యిచ్చారు.

### తెలుగు, కన్నడ లిపి ఏకీకరణ సమస్య

తెలుగు, కన్నడ లిపి ఏకీకరణ సమస్య పరిశీలనకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, శ్రీ వావిలాల శ్రీ స్వర్ణ వేమయ్యగార్ల ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

మైసూరు ప్రభుత్వ ప్రతినిధి ఈ కమిటీలో లేనప్పుడు దీనివలన వచ్చే ప్రయోజనమేమిటని పలువురు సభ్యులడిగారు.

కమిటీని ప్రభుత్వం నియమించదలచింది కనుక దీనిఅర్థం లిపి ఏకీకరణ సూత్రాన్ని ప్రభుత్వం అంగీకరించినట్లేనా? అని శ్రీ గౌతులచ్చన్న అడిగారు. అందుకు మంత్రి కాదని సమాధానం యిచ్చారు. ప్రాథమిక పరిశీలన జరుపవలసిందని కమిటీని ఆదేశించామనీ; పరిశీలనానంతరం అవసరమనుకుంటే మైసూరు ప్రభుత్వంతో ఈ విషయం చర్చిస్తామని మంత్రి అన్నారు.

రాష్ట్రంలోని జిల్లాలను పునర్విభజన చేయాలంటే [illegible]కోట్ల రూపాయల వ్యయం అవుతుందని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు. అందుచేత ఈవిషయాన్ని సావధానంగా చేయదలిచామని అన్నారు.

ఉద్యోగ నిర్వహణలో ఉండగా పోలీసులు మరణిస్తే వారి కుటుంబాలకు సుమారు రు 25/- చొప్పున పింఛను యిచ్చే ప్రతిపాదన ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 12 వ తేదీన శాసనసభలో తెలియజేశారు.

## కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం

కంకటపాలెం, మార్చి 12

బాపట్ల తాలూకా కంకటపాలెం, నర్సాయపాలెం గ్రామాల పార్టీ కార్యకర్తల సమావేశం ఈ నెల 11 వ తేదీన కంకటపాలెంలో జరిగింది. 60 మంది కార్యకర్తలు పెద్దలు హాజరైనారు. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొల్లా వెంకయ్యగారు వివిధసమస్యలపై మాట్లాడారు.

కంకటపాలెం గ్రామ పార్టీ కార్యదర్శి శ్రీ సుబ్బారావు, నర్సాయపాలెం గ్రామ పార్టీ కార్యదర్శి శ్రీ చెంచు రామయ్యగారు 2½ వేల రూపాయల వరకు పార్టీ నిధి వసూలు చేయగలమన్నారు.

కార్యకర్తలు, పెద్దలు మొత్తం రు 14 వందలు విరాళాలు వాగ్దానం చేశారు.

## విజయవాడ ఛేంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం

విజయవాడ, మార్చి 13

విజయవాడ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మేనేజింగ్ కమిటీ వారు ఈనెల 10 వ తేదీన సమావేశమై నూతన సంవత్సరానికి ఈదిగువవారితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు: శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, శ్రీ చెరుకూరి అంజయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఆంజనేయులు; సహాయకార్యదర్శి: శ్రీ కె. రామనాథం; కోశాధికారి: శ్రీ మాశెట్టి రామమోహనరావు.

సంపాదకవర్గం. మోటూరు హనుమంతరావు, (అధ్యక్షులు) కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్. ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ.